తెలుగు దిన పత్రిక

http://aksharagalam.com

# అక్షరగళం

నిజం..నిర్భయంగా

హైదరాబాద్ | శుక్రవారం | 06-02-2026 | సంపుటి-03 | సంచిక-241 | పేజీలు - 08 | వెల:3/–

## గ్రూప్`1 తీర్పుతో ఊరట

### అభ్యర్థులకు సీఎం అభినందన



**హైదరాబాద్,ఫిబ్రవరి 5:** గ్రూప్`1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్`1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్`1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్`1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్`1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్`1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది.

## ప్రజాపాలన అందిస్తుంటే

# విషం చిమ్ముతున్నారు

### ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది



అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం

ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది

పదేళ్లలో బిఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు

బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు

బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్

పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలని హితవు

**అక్షరగళం, కరీంనగర్,ఫిబ్రవరి 5:**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో

మిగతా 2లో



## పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధి...

# రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

### తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి

### సిరిసిల్ల ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**అక్షరగళం, రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి5:**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆరఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆరఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆరఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని

మిగతా 2లో




## మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

### పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం

**అక్షరగళం, షిల్లాంగ్,ఫిబ్రవరి 5:**

మేఘాలయ రాష్ట్రంలో అక్రమ బొగ్గు తవ్వకాలు మరోసారి భారీ ప్రాణ నష్టానికి కారణమయ్యాయి. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలోని ఓ గనిలో బొగ్గు తవ్వుతుండగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి 16 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు

మిగతా 2లో



## గాంధీనగర్ విమెన్స్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం

### సకాలంలో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

### ఉదయం అంతా బయటకు వెళ్లడంతో తప్పిన ప్రాణాపాయం

**అక్షరగళం, హైదరాబాద్,ఫిబ్రవరి 5:**

ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్

మిగతా 2లో

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో

# బానిస ప్రభుత్వాలు

### పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం

### మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన

### మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా

### రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి



**అక్షరగళం, హైదరాబాద్,ఫిబ్రవరి 5:**

తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆరఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం

మిగతా 2లో



## సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

**అక్షరగళం, ఖమ్మం,ఫిబ్రవరి 5:**

సంక్షేమ పథకాలు అందించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండేళ్లలో అనేక కార్యక్రమాల ద్వారా

మిగతా 2లో

## తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

### వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి

### శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు

### తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది

### కనీస పశ్చాత్తాపం లేకుండా విమర్శలు

### కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్

### అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం

### దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం

### మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ



**అక్షరగళం, అమరావతి,ఫిబ్రవరి 5:**

తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే మహాకుట్రకు వైకాపా పాల్పడిందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేలా

మిగతా 2లో



### ఇప్పటికే మోసపోయాం..

## మళ్లీమళ్లీ మోసపోవద్దు

### సూర్యాపేట పట్టణంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### రేవంత్ అజ్ఞానంతో చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి

### బీఆర్ఎస్ నేత, మాజీ జగదీష్‌రెడ్డి పిలుపు

**అక్షరగళం, సూర్యాపేట,ఫిబ్రవరి5:**

మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచిండ్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న

మిగతా 2లో

## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా

# దేశం పరుగులు



### రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్

### ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది

### 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం

### ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు

### దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు

### మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం

### కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు

### రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ

### విపక్షాల నిరసనల...నినాదాలు..చివరకు వాకౌట్

**అక్షరగళం, న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5:**

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్ర్యం తొలినాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల

మిగతా 4లో

## కేసీఆర్ పై విషం కక్కుతున్న సీఎం రేవంత్



### బూతుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుస్తారు

### మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శ

02

## లేని ప్లాట్లను సృష్టించారు.. రిజిస్ట్రేషన్లు చేపించేశారు





04

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

(మొదటిపేజీ తరువాత)



ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆరఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు` రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆరఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆరఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆరఎస్ రంకెలేస్తోంది. బీఆరఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆరఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని..ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్ధాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

(మొదటిపేజీ తరువాత)

అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పేలుడికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. మేఘాలయలో ర్యాట్ హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, ఈ తవ్వకాలను 2014 నుంచి జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధించింది. ర్యాట్ హోల్ అంటే.. సమాంతరంగా సన్నని గుంత తవ్వుతూ బొగ్గును బయటకు వెలికి తీసే పద్ధతి. సుమారు 3, 4 అడుగుల వెడల్పుతో ఈ గుంతలు ఉంటాయి. అచ్చం ఎలుకలు బొరియలు తవ్వినట్టుగా ఉంటాయి కాబట్టి దీనికి 'ర్యాట్ హోల్ మైనింగ' అనే పేరు వచ్చింది. ఇటీవల ఈ తవ్వకాలపై ఎన్జీటీ నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

## ఇప్పటికే మోసపోయాం.. మళ్లీమళ్లీ మోసపోవద్దు

(మొదటిపేజీ తరువాత)



బిఆరఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు ప్లలెవేస్తున్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్ధంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్రం తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోపణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో బిఆరఎస్‌కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయిండ్రని అన్నారు.

# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

(మొదటిపేజీ తరువాత)



కార్యక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులతో కలసి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు.. భక్తులు తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. 'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని చంద్రబాబు తప్పుబట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు. తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదన్న చంద్రబాబు.. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతూనే ఉన్నారంటూ మండిపడ్డారు. ఇక.. తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయని చంద్రబాబు అన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడుకొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్ఠకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని.. ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు. మరోవైపు 2022లో రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్నే క్షమాపణలు చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపానేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా? దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది. అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు. మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం అని చంద్రబాబు అన్నారు.



## పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

(మొదటిపేజీ తరువాత)

విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆరఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్ధాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలి. రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ఈ మాట చెబుతున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అందరినీ మోసం చేస్తున్నది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటువేస్తే.. మళ్లీ మోసపోవడం ఖాయం' అని కేటీఆర్ అన్నారు. 'ముఖ్యమంత్రికి చేతిలో అధికారం, అవకాశం ఉన్నప్పుడు మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏమున్నది? చేతనైతే ప్రజలకు మంచి చేయాలి, ఇచ్చిన హామీలు అమలు చేయాలి. కానీ కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏముంది..? ప్రతి అంశంలో అడ్డగోలుగా మాట్లాడటం, అబద్ధాలు ఆడటం తప్పించి, ఈ రెండేళ్ళలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. కేసీఆర్ ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను తీసివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది. ఈ ఎన్నికల్లో జిల్లా కేంద్రాలను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాటలు చూసి ఓటు వేయాలి. జిల్లాలు ఎత్తివేస్తామని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అది మంచా, చెడా అన్న విషయాన్ని గుర్తించి ఓటు వేయాలని కేటీఆర్ సూచించారు.

## గాంధీనగర్ విమెన్స్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం



(మొదటిపేజీ తరువాత)

ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తులో సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

(మొదటిపేజీ తరువాత)

ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆరఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆరఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆరఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆరఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆరఎస్ పార్టీ తరఫున గెలిచిన జీహెచఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## కేసిఆర్ పై విషం కక్కుతున్న సీఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి 5:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆరఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆరఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్ప్రహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎసఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆరఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎసఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన కుర్చీని కాపాడుకోవటానికి బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని చెప్పారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదన్నారు. పగ ప్రతీకారాలు తప్ప పాలన మీద దృష్టి లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు. రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చావో ప్రెస్ క్లబ్‌లో చర్చ పెడదామా? అంటూ సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్ విసిరారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చిన తర్వాత అయినా మారాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హరీశ్ రావు హితవు పలికారు. రేవంత్ రెడ్డి మారతారన్న నమ్మకం తనకు లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.






## సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాత)

దీనిని రుజువు చేశామని అన్నారు. ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం సుజాతనగర్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రంగుల కండువాలు కప్పుకొని వచ్చి చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, వారికి ఏ అధికారం ఉందని ప్రజలకు పథకాలు అందిస్తారని విమర్శించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్‌లో ఇస్తామని, స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ సీతారాములు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లింగం పుష్పావతి, కోటి చింతలపూడి శ్రావణి పాల్గొన్నారు.




# పురపోరులోనూ పాలకులకు పరాభవమే

పంచాయతీల పోరు అయిపోయింది.. పట్టణాల వంతు వచ్చింది. పంచాయతీ ఎన్నికల్లో నలభై శాతం గ్రామాలు కర్రుకాల్చి కాంగ్రెస్‌కు వాతపెట్టాయి. ఇప్పుడు పట్టణాల ఓటర్లకు అవకాశం లభించింది. తెలుగుదేశం పార్టీ విశ్వాసపాత్రుడైన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ జెండా కప్పుకొని అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లో జరిగిన విధ్వంసం కూడా అంతాఇంతా కాదు. తెలంగాణ సాధించిన తర్వాత అన్ని అడ్డంకులను అధిగమించి చక్కగా పట్టాలపైన వెళ్తున్న దశలో తెలంగాణ ఒక్కసారిగా పట్టాలు తప్పింది. పదేండ్ల పాటు.. అర్బన్ ఎకానమీతోపాటుగా, రూరల్ ఎకానమీని సమాంతరంగా సమతుల్యతతో నడిపించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ప్రజల్లో సంతృప్తిస్థాయి పెరిగితే.. వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పర్యవసానంగా వారు మానవవనరులై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతంగా నిలుస్తారన్న కేసీఆర్ దార్శనికతకు అనుగుణంగా పదేండ్లపాటు పాలన సాగింది. పల్లె ప్రగతితోపాటుగా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని కేసీఆర్ విజయవంతంగా అమలు చేశారు. పట్టణ ప్రగతి కార్యక్రమానికి 10 శాతం గ్రీన్ బడ్జెట్‌ను కేటాయించారు. పట్టణాల్లో పారిశుద్ధ్యం, వర్షపు నీరు, మురుగునీటి నిర్వహణ వ్యవస్థల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన వంటి చాలా అంశాలపై ఒకేసారి దృష్టి సారించి రాష్ట్రంలోని అన్ని పట్టణాలను ప్రగతిబాట పట్టించారు. అన్ని జిల్లా కేంద్రాలకు కనెక్టివిటీని పెంచారు.

రాష్ట్ర రహదారుల మౌలిక సదుపాయాల కల్పనలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికీ నల్లా నీళ్లు అందాయి. గృహ నిర్మాణ రంగంలోనూ విప్లవాత్మక విధానాలు అమలు చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ అందించారు. అభివృద్ధిని హైదరాబాద్‌తోపాటు జిల్లాలకు వికేంద్రీకరించారు. ములుగు లాంటి ఏజెన్సీ ప్రాంతాలను మున్సిపాలిటీలు చేయడం ద్వారా అభివృద్ధికి రాచబాట పరిచారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాల్లో రియల్ ఎస్టేట్ రంగం అనూహ్యమైన అభివృద్ధి సాధించింది. కానీ రేవంత్‌రెడ్డి పాలన వచ్చిన తర్వాత మొట్టమొదట విధ్వంసమైన రంగం రియల్ ఎస్టేటే. రెండేండ్లయినా కూడా ఇంకా కోలుకోలేదు. దీనికి తోడు హైడ్రా వ్యవస్థను నగరం మీదికి వదిలారు. పేదలను బయటకు ఈడ్చి పడేసి, ఇండ్లు కూల్చేసిన ఘటనలు ఎన్నో. ఇదే హైడ్రా ఏ రోజు కూడా చెరువులు దిగమింగిన గద్దల జోలికి మాత్రం పోనే లేదు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల తర్వాత హైడ్రాను రాష్ట్రంలోని మిగతా పట్టణాలన్నింటికీ విస్తరించాలన్న ఆలోచనతో ఉన్నట్టు కనబడుతున్నది. అదే జరిగితే.. ఇక పేదల గోడు వినేవాడే ఉండడు.

కాంగ్రెస్ పాలనలో మంత్రులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు చేస్తున్న పని ఒకటే. మున్సిపాలిటీలకు నాలుగు వైపులా ఆఫీసులు ఏర్పాటు చేసుకోవటం, ఎవరు ఇల్లు కట్టినా, రోడ్డు వేసినా.. అపార్టుమెంట్ల నిర్మాణం చేపట్టినా, వాళ్ల నుంచి కమీషన్లు వసూలు చేయడం.. ఎక్కడ భూమి కనిపిస్తే.. అక్కడికి పోయి కబ్జాలు చేయడం, ఎవరైనా గట్టిగా మాట్లాడితే హైడ్రాను తెస్తామంటూ బెదిరించడం తప్ప మరేమీ చేయడం లేదు. చివరకు వర్సిటీల భూములపైనా రేవంత్ సర్కార్ పెద్దలు కన్నేశారు. భూములు అమ్ముకోవద్దంటూ విద్యార్థులు ఉద్యమాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో పట్టణాల్లో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారు. ఉచిత డయాగ్నొస్టిక్ సెంటర్లు నెలకొల్పారు. వరంగల్ మహానగరంలో దేశంలోనే అత్యాధునిక సౌకర్యాలతో సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం చేపట్టారు. రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దవాఖాన నిర్మాణం నిలిచిపోయింది. ఇక నగరంలో బస్తీ దవాఖానలు పడకేశాయి. డయాగ్నొస్టిక్ సెంటర్లు మూతపడ్డాయి. కాంగ్రెస్ పాలకులు వైద్యరంగాన్ని సర్వనాశనం చేశారు. బీఆర్ఎస్ హయాంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అంటే ప్రతిష్ఠాత్మక శాఖగా గుర్తింపు పొందింది. ఆ శాఖను నిర్వహించిన కేటీఆర్ దేశవ్యాప్తంగా గొప్ప పేరు సాధించారు. ప్రతి పట్టణంలోనూ ట్యాంక్‌బండ్‌ల నిర్మాణం జరిగింది. చిన్న మున్సిపాలిటీల్లో ఒకటి, పెద్ద మున్సిపాలిటీల్లో రెండు, కార్పొరేషన్లలో నాలుగు చొప్పున వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేశారు. వీటిలో చాలావరకు పూర్తయ్యాయి. పనులు మధ్యలో ఉన్న మాట మిగిలితే.. ఆ పనులు రెండేండ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు తయారైంది. పనులు చేయడానికి ఏ ఒక్క కాంట్రాక్టర్ కూడా ముందుకు రావటం లేదు. తాజాగా ఖమ్మంలో పురపాలక ఎన్నికల ప్రచారంలో రెవెన్యూ మంత్రి మాట్లాడుతూ.. నల్లాల్లో మురికి నీళ్లొస్తున్నాయంటూ ఆరోపణలు వస్తున్నాయి. మమ్మల్ని గెలిపిస్తే.. చక్కని నీళ్లను అందిస్తాం అని హామీ ఇచ్చారు. ఇప్పుడు తామే అధికారంలో ఉన్న సంగతి మంత్రి మరచిపోయారు.

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఐటీ రంగాన్ని తెలంగాణలోని అన్ని పట్టణాలకు విస్తరించేలా ప్రణాళికలు అమలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏకంగా టీహబ్‌కు మంగళం పాడటానికి ప్రయత్నించారంటే.. పట్టణాభివృద్ధి శాఖను తన దగ్గరే పెట్టుకున్న రేవంత్ ఆలోచన ఏమిటో అర్థమవుతున్నది. ఇక పట్టణాల్లో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు అసంతృప్తిగా ఉన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు బీఆర్ఎస్ చేసిన మేలు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ, ఏ ఒక్క ప్రభుత్వమూ చేయలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే.. అదే రోజు బెనిఫిట్స్ అందించి, ప్రభుత్వ వాహనంలో ఇంటి దగ్గర దింపే సంప్రదాయాన్ని కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించింది. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటి దగ్గర దింపడం మాట దేవుడెరుగు.. రిటైరైన వారికి బెనిఫిట్లు కూడా ఇవ్వడంలేదు. రిటైరైన పలువురు ఆత్మహత్యలు చేసుకోగా, కొందరు ఆందోళనతో గుండెపోటు వచ్చి చనిపోయారు. పట్టణాల్లో తెల్లరేషన్ కార్డులు ఉన్న వారికి ఆస్తిపన్ను తగ్గిస్తామంటూ రేవంత్ ఇచ్చిన హామీ గంగలో కలిసింది

రెండేండ్ల కిందటి వరకు కేంద్ర ప్రభుత్వం పట్టణాలకు సంబంధించి ఏ అవార్డు ఇచ్చినా.. మొదటి వరుసగా తెలంగాణ రాష్ట్రం ఉండేది. కాంగ్రెస్ పాలనలో రెండేండ్లుగా ఇలాంటి అవార్డుల మాట వినిపించడంలేదు. దీన్ని బట్టి తెలంగాణలో ఎంత దారుణంగా పట్టణ విధ్వంసం జరుగుతున్నదో ప్రతి ఒక్కరికీ అర్థమవుతున్నది. పల్లెల్లో రైతులను గోస పుచ్చుకుంటున్న రేవంత్ సర్కార్.. పట్టణాల్లో ఉద్యోగులను గోస పుచ్చుకున్నది. తెలంగాణ సమాజం ఇప్పుడు మేలుకున్నది. ఇంటి మనిషిని వదులుకొని.. వలస మనిషికి బంటును నమ్మి నెత్తిన పెట్టుకున్నందుకు ఫలితం ఏమిటో ప్రజలకు అర్థమైంది. ఇక మిగిలింది.. పంచాయతీల మాదిరిగానే పురపోరులోనూ పాలకులకు పరాభవమే.

# సామాజిక న్యాయంపై కనిపించని కుట్ర

ఉన్నత విద్యా సంస్థలలో కుల ఆధారిత వివక్షను నివారించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) గత నెల 13న జారీ చేసిన కొత్త నిబంధనలు తీవ్ర అలజడికి దారితీశాయి. వాటిపై నెలకొన్న వివాదం ఉన్నత విద్యా సంస్థలలో సమానత్వాన్ని ప్రోత్సహించడం గురించి ఎంతమాత్రం కాదు. నిజ జీవిత పర్యవసానాలతో కూడిన రాజకీయ ప్రహసనమది. ఆరంభం నుంచి ముగిసే వరకు ఆ నాటకంలోని ప్రతి సన్నివేశం కూడా ద్వేష భావంతో నిండివున్నది. తొలుత పాటించిన వైఖరికి విరుద్ధమైన నిర్ణయం తీసుకుంది యూజీసీ. సామాజిక న్యాయం పట్ల ఉదాసీనత చూపే పాలనా వ్యవస్థ ఉన్నత విద్యా సంస్థలలో వివక్షను రూపుమాపేందుకు ఉద్దేశిస్తూ కొత్త నిబంధనలు జారీ చేసింది. ఆ తరువాత ఆ నిబంధనలకు వ్యతిరేకంగా భిన్నాభిప్రాయాన్ని ఉత్పత్తి చేశారు. పాలకులకు విధేయులు అయినవారు తమ సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలకు పూనుకున్నారు. ఆధిపత్యాన్ని చలాయించేవారే తాము వేధింపులకు గురవుతున్నామని ఆక్రోశించారు. అంతిమంగా సర్వోన్నత న్యాయస్థానం రంగప్రవేశం చేసింది. వివక్ష నివారణకు నిబంధనలు రూపొందించి అమలుపరచాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన అత్యున్నత న్యాయస్థానమే తీరా అవి జారీ అయిన తరువాత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లేవనే అభిప్రాయంతో వాటి అమలుపై స్టే విధించింది. యూజీసీ నిబంధనల అమలును సుప్రీంకోర్టు నిలిపివేయడం సాంకేతికంగా ఒక చిన్న విషయమే కావచ్చుకానీ పౌరులు, ప్రభుత్వం మధ్య రాజ్యాంగంలో పొందుపరచిన ఒక సున్నితమైన సామాజిక ఒప్పందాన్ని ఉల్లంఘించే న్యాయ నిర్ణయమది.యూజీసీ నిబంధనలపై వివాదం విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో సామాజిక వివక్ష ఉందా లేదా అనే విషయంపై కాదు. ఉందనేది ఒక తిరుగులేని వాస్తవమని ఇటీవలే ప్రచురితమైన ఎన్. సుకుమార్ పుస్తకం ‘Caste Discrimination and Exclusion in Indian దేశంలోని కొన్ని ఉత్కృష్ట ఉన్నత విద్యాసంస్థలలో దళిత విద్యార్థులు ఏ విధంగా నిందలు, దుర్భాషల నెదుర్కొంటున్నదీ సుకుమార్ పేర్కొన్నారు. అగ్రకులాలకు చెందిన విద్యార్థులు తమ సహచర విద్యార్థులు అయిన దళిత సామాజికులను ‘కోటా సంతానం’, ‘కేటగిరీ వాలా’, ‘సర్కారీ దమాద్’, ‘సర్కారీ బ్రాహ్మిణ్’, ‘సద్దూస్’ లేదా ‘బెహెన్జీ’ అని, ఇంకా చెప్పలేని మాటల్లో ఎత్తి పొడుస్తుంటారని సుకుమార్ తెలిపారు. ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు, మూల్యాంకనాలు, పరిశోధనా పర్యవేక్షణలు, పాలనా వ్యవహారాలు, క్రమశిక్షణా యంత్రాంగాలలో సర్వత్రా కుల ఆధారిత వివక్ష పరివ్యాప్తమై ఉంది. పది విశ్వవిద్యాలయాలలో 600 మంది విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన ఇంటర్వ్యూల ఆధారంగా సుకుమార్ ఈ వాస్తవాలు వెల్లడించారు. వైవాలు, ఇంటర్వ్యూలలో తాము వివక్షకు గురవుతున్నామని మూడింట రెండువంతుల మంది విద్యార్థులు వెల్లడించారు. ఆ వివక్షకు ప్రాథమిక కారకులు అధ్యాపకులే అని 60శాతం



మంది విద్యార్థులు నిర్ధారించారు. అంతే శాతం మంది దళిత పరిశోధక విద్యార్థులు తాము పర్యవేక్షణాపరమైన దోపిడీకి గురవుతున్నామని తెలిపారు. మరి ఓబీసీల విషయంలో ఈ వివక్ష ఎలా ఉందని మీరు ప్రశ్నించవచ్చు. మన విశ్వవిద్యాలయాలలో ఆ విద్యార్థుల అనుభవాలు ఆ ఉన్నత విద్యా సంస్థలు ప్రజాస్వామిక నెలవులుగా లేవు అని మాత్రమే స్పష్టం చేస్తున్నాయి.ఈ వివక్షను అరికట్టేందుకు 2012లో యూజీసీ జారీ చేసిన నిబంధనలను రూపొందించడంలో ఆ సంస్థ సభ్యుడిగా నేనూ పాలుపంచుకున్నాను. ఆ తొలి నిబంధనలను అమలుపరిచేందుకు నిర్దేశించిన సంస్థాగత ఏర్పాట్లు సంతృప్తికరంగా లేవు. వాటితో పోల్చితే ఇటీవలి కొత్త నిబంధనలు సంస్థాగత ఏర్పాట్ల విషయంలో చాలా మెరుగ్గా ఉన్నాయి. వివక్షను ఇవి విస్తృత ప్రాతిపదికన నిర్వచించాయి. వేధింపులు, వ్యక్తిగతంగా బాధించడం, వ్యతిరేకత చూపించడం మొదలైనవి కూడా వివక్ష కిందకు వస్తాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రత్యక్ష, పరోక్ష వివక్షలు అన్నిటినీ రూపుమాపడమే కొత్త నిబంధనల లక్ష్యంగా ఉన్నది.

కొత్త నిబంధనలు ప్రశస్తమైనవి అనడంలో సందేహం లేదు. సమస్యల్లా వాటిని ఆచరణలోకి తీసుకురావడమే. ఇదిగో, ఈ విషయంలోనే సంకల్పం కొరవడుతోంది. 2012లో యూజీసీ జారీ చేసిన నిబంధనలు కాగితాల మీదనే ఉండిపోయాయి. వాటి గురించి విద్యార్థులకు తెలియనే తెలియదు. మరి 2026లో జారీ అయిన కొత్త నిబంధనల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందా?

ఈ వ్యవహారం ఒక న్యాయ వివాదం కాదు. ఒక న్యాయ వివాదంగా అది రూపొందకూడదు. విద్యా సంస్థల్లో వివక్షకు వ్యతిరేకంగా యూజీసీ జారీ చేసిన పాత నిబంధనలు, కొత్త నిబంధనలు రెండూ కూడా రాజ్యాంగం నుంచి స్ఫూర్తి పొందినవే. ‘కులం, సంప్రదాయం, మతం, భాష, జాతి, జెండర్, వైకల్యం’ ఆధారంగా ఎటువంటి వివక్ష చూపడానికి వీలులేదని పాతవీ, కొత్తవీ రెండూ స్పష్టం చేశాయి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు సంభావ్య వివక్ష నుంచి రక్షణ కల్పించాలని పాత నిబంధనలు నిర్దేశించాయి. ఆ సామాజిక వర్గాలకు తోడుగా ఓబీసీలకు కూడా అటువంటి రక్షణ కల్పించాలని కొత్త నిబంధనలు పేర్కొన్నాయి. గమనార్హమైన వాస్తవమేమిటంటే 2019లో రోహిత్ వేముల, పాయల్ తాడ్వి (విశ్వవిద్యాలయాలలో వేధింపులు, మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులు)ల మాతృమూర్తులు దాఖలు చేసిన ఒక కేసులో సర్వోన్నత న్యాయస్థానం నిర్దిష్ట ఆదేశాల మేరకు కొత్త నిబంధనలను యూజీసీ జారీ చేసింది. జస్టిస్ (ఇప్పుడు సీజేఐ) సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీలతో కూడిన ధర్మాసనం సెప్టెంబర్ 15, 2025న ఆ ఆదేశాలు జారీ చేసింది. ‘విద్యార్థుల పట్ల వివక్ష నివారణకు ఒక కమిటీ నేర్పాటు చేయాలని, ఆ కమిటీలో 50శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందినవారే సభ్యులుగా ఉండాలని, కమిటీ చైర్మన్ కూడా ఆ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తే ఉండాల’ని సుప్రీంకోర్టు సిఫారసు చేసింది. ఆ సిఫారసుల మేరకు యూజీసీ కొత్త నిబంధనలు జారీ చేసింది. తాము సిఫారసు చేసిన నాలుగు నెలల అనంతరం అదే ధర్మాసనం యూజీసీ జారీ చేసిన కొత్త నిబంధనలు రాజ్యాంగబద్ధంగా లేవంటూ వాటి అమలుపై స్టే విధించింది. ఈ స్టే ఉత్తర్వుల జారీకి సుప్రీంకోర్టు చెప్పిన కారణాలు ఈ తరహా వివక్షల విషయమై సర్వోన్నత న్యాయస్థానం దీర్ఘకాలంగా అనుసరిస్తున్న వైఖరికి అనుగుణంగా లేవని న్యాయశాస్త్ర కోవిదుడు గౌతమ్ భాటియా అభిప్రాయపడ్డారు. ఉన్నత విద్యా సంస్థలలో కుల ఆధారిత వివక్షను రూపుమాపేందుకు యూజీసీ జారీ చేసిన నిబంధనలపై రగులుతోన్న ఆందోళన నిస్సందేహంగా ఒక రాజకీయ పోరాటం. దానికి కారకులైనవారు తమ అసలు లక్ష్యాలను దాచిపెట్టారు. ఎన్నికలలో విజయాన్ని సాధించిపెట్టే ఒక సామాజిక సంకీర్ణాన్ని భారతీయ జనతా పార్టీ నిర్మించుకున్నది. తన ప్రధాన ఓటు బ్యాంకు అయిన అగ్రకులాల హిందువులను సంఘటితపరచడంతో పాటు హిందూ సమాజంలోని మిగతా సామాజిక వర్గాలపై గణనీయమైన పట్టు సాధించడం ద్వారా ఆ సామాజిక సంకీర్ణం సాధ్యమయింది. ఆ క్రమంలో కింది స్థాయి హిందూ సామాజిక వర్గాలు అయిన దళితులు, బహుజనులకు పలు రాజకీయ, ఆర్థిక రాయితీలు కల్పించింది. కుల గణన డిమాండ్‌ను ఆమోదించడం కూడా వాటిలో ఒకటి. తమ రాజకీయ అధికారాన్ని, ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు దళిత, బహుజనులకు అటువంటి రాయితీలు కల్పించడం తప్పనిసరి అని బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకు అయిన అగ్రకులాల హిందువులు భావించారు, సహించారు. ఎన్నికలలో బీజేపీ వరుసగా తిరుగులేని విజయాలు సాధిస్తూ వస్తోంది. ఎడతెగని ప్రచారోధృతితో తన భావజాలానికి విస్తృత ఆమోదాన్ని కూడా సాధిస్తోంది. ఈ కారణంగా దళితులు, బహుజనులకు ఇస్తోన్న రాయితీలు అనవసరమని, అవి ఇవ్వకపోయినా తమ రాజకీయ ఆధిపత్యానికి సవాళ్లు ఎదురుకావనే సునిశ్చిత విశ్వాసానికి బీజేపీ మద్దతుదారులు అయిన అగ్రకులాల హిందువులు వచ్చారు. ఏది ఎలా జరిగినప్పటికీ ఓబీసీలకు కల్పిస్తున్న ప్రయోజనాల విషయమై అగ్రకులాల హిందువులకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయి. ఫలితంగా బీజేపీ నిర్మించిన సామాజిక సంకీర్ణం బీటలువారడం ప్రారంభమయింది. ఈ విచ్ఛిన్నాన్ని, లేదూ అనైక్యతను దాచిపెట్టేందుకు బీజేపీ చాలా కష్టపడుతోంది. భారత రాజ్యాంగం ప్రవచించిన సామాజిక న్యాయ భావనపై ప్రచ్ఛన్న దాడులు జరుగుతున్నాయి. యూజీసీ నిబంధనలు అందుకొక సందర్భం మాత్రమే. ఆ అవకాశాన్ని సామాజిక న్యాయ వ్యతిరేక శక్తులు ఉపయోగించుకున్నాయి. వాటి అసలు లక్ష్యం రిజర్వేషన్ల సదుపాయాన్ని పూర్తిగా కూల్చివేయడమే. వివిధ రంగాలలో ఓబీసీల పురోగతి ఆ శక్తులకు తొట్రుపాటు కలిగిస్తోంది. కులగణన డిమాండ్ ఆ శక్తులను కలవరపరుస్తోంది. ఫలితంగానే యూజీసీ నిబంధనలపై వివాదం నెలకొన్నది. ఈ వివాదంతో – తమ రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి కృతనిశ్చయంతో ఉన్నవారు, రాజకీయ అధికారాన్ని సాధించుకోవడానికి ప్రయత్నిస్తున్న వారి మధ్య ఒక సామాజిక సమరం పునః ప్రారంభమయింది. ఈ పోరాటం మన రిపబ్లిక్ భవితవ్యాన్ని నిర్ణయిస్తుంది.

# అది మన ఆత్మగౌరవ సంకేతం!

అమెరికా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను బయటి దేశాలవారే ఎక్కువగా పొందుతున్నారనే ఉద్దేశంతో ఆ పథకాలపై ఆధారపడి జీవిస్తున్న వలసదారుల లెక్కలు తీసింది ట్రంప్ ప్రభుత్వం. ఈ లెక్కల ఆధారంగా ఏకంగా 75 దేశాల పౌరులకు కొత్తగా అమెరికా రావడానికి అవసరమైన వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏ దేశమైనా సొంత పౌరుల కోసమే ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తుంది. కానీ నిబంధనల్లో లొసుగుల్ని వాడుకుంటూ ఆ ప్రయోజనాల్ని ఇతరులు గరిష్ఠంగా కాజేస్తోంటే ఎవ్వరైనా ఏం చేస్తారో ట్రంప్ కూడా అదే చేశారు. గమనించాల్సిన అంశం ఏంటంటే పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటు, రష్యా వంటి దేశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. భారత్ మాత్రం ఈ జాబితాలో లేదు. అమెరికాలో అడుగుపెడుతున్న భారతీయులు తమ నైపుణ్యాలు, సామర్థ్యాల మీద ఆధారపడి బతుకుతున్నారే తప్ప, అమెరికా ప్రభుత్వపు దయాదాక్షిణ్యాల మీద కాదని దీన్ని బట్టి స్పష్టమవుతోంది.ట్రంప్ నిర్ణయం కొందరికి కంటగింపుగా కనిపించవచ్చు. అధికారికంగా వీసా ప్రాసెసింగ్ నిలిపివేయకుండా కేవలం వీసాలు తిరస్కరిస్తూ వచ్చినా ఇంత చర్చ జరిగేది కాదు. కానీ ట్రంప్ తాను ఆయా దేశాలను వెలివేస్తున్నట్టు స్పష్టం చేయదల్చుకున్నారు కనుకనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో ఉంటున్న ఆయా దేశాలకు చెందిన వలసదారులు అక్కడి సంక్షేమ పథకాలన్నింటినీ హైజాక్ చేసేస్తుండటం ఆ తీవ్ర నిర్ణయానికి దోహదం చేసింది. ఈ జాబితాలో అమెరికాతో పోటీపడగల అగ్రదేశం అని చెప్పుకునే చైనా నుంచి చిన్న దేశాల వరకు అనేకం ఉన్నాయి... మనం తప్ప! అమెరికాలోని భారతీయుల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసే అంశం అది. అమెరికన్లు కూడా మనల్ని గౌరవించి తీరాల్సిన సంగతి ఇది. అమెరికన్ వ్యవస్థకు భారతీయులు




కంట్రిబ్యూట్ చేస్తున్నారే తప్ప, అమెరికా నుంచి వారు తీసుకునే విధంగా లేరు. ఇందుకు భారతీయుల జీవన విధానంలోని క్రమశిక్షణ, ఆర్థిక వనరుల నిర్వహణ, తమ కాళ్లపైనే తాము నిలబడాలనుకునే ధోరణి ఒక కారణం.భారతీయ వలసదారులు ఎక్కువగా నైపుణ్య ఆధారిత, ఉన్నత వేతనాలు గల రంగాల్లోనే ఉన్నారు. సాంకేతిక, వైద్య, ఇంజనీరింగ్, పరిశోధన, వ్యాపార రంగాల్లో పనిచేస్తున్నారు. ఇవి స్థిరమైన ఆదాయం ఇచ్చే ఉద్యోగాలు. కాబట్టి ప్రభుత్వ సహాయం, పథకాలను అర్థించే స్థితిలో భారతీయులు లేరు. ప్యూ రీసెర్చ్ సెంటర్ ప్రకారం, 2023 నాటికి అమెరికాలో సుమారు 52 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. అమెరికాలోని అన్ని ప్రధాన వలస సమూహాల్లో భారతీయుల కుటుంబాల సగటు ఆదాయం అత్యధికం. 2023లో ఆసియా–అమెరికన్ కుటుంబాల సగటు ఆదాయం సుమారు లక్షా అయిదు వేల డాలర్లుగా ఉన్నా, భారతీయుల ఆదాయం దానికన్నా ఎక్కువ. భారతీయుల నేతృత్వంలోని కుటుంబాల సగటు వార్షిక ఆదాయం లక్షా యాభై వేల డాలర్లకు పైగా ఉంది. ఇది అమెరికా జాతీయ సగటును మాత్రమే కాదు, ఇతర వలసదారుల సగటును కూడా దాటింది. ఈ అధిక ఆదాయం కారణంగా భారతీయులు స్థానిక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు భారీగా పన్నులు చెల్లిస్తున్నారు. ఆర్థికంగా చూస్తే, వారు వ్యవస్థ నుంచి తీసుకునేదాని కంటే ఎక్కువగా అందిస్తున్నారు. అందుకే భారతీయ అమెరికన్లను ‘నికర కంట్రిబ్యూటర్లు’గా ఆర్థిక నిపుణులు పిలుస్తున్నారు.

వలస విధానాలు ఎలా ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయన్న దానికి భారత్ మంచి ఉదాహరణ. నైపుణ్యాలు, ఉపాధి సామర్థ్యం, విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన వలస మార్గాలు సమాజాన్ని బలపరుస్తాయి. ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయి. ఇటు సొంత దేశాన్ని, అటు వలస వెళ్లిన దేశాన్ని కూడా గౌరవప్రద స్థితిలో ఉంచుతాయి. అమెరికాలో భారతీయ వలసదారులు ఎక్కువగా సంపాదిస్తున్నారు, ఎక్కువగా పన్నులు చెల్లిస్తున్నారు, అక్కడి ప్రభుత్వ సహాయంపై తక్కువగా ఆధారపడుతున్నారు. అన్ని దేశాల వీసా ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం ఒక రకంగా అమెరికాలోని భారతీయులకు సానుకూలాంశం అయ్యే అవకాశం ఉంది. ఉద్యోగాధారిత గ్రీన్ కార్డుల జారీ విషయంలో ఇది ఎన్నారైలకు కలిసొచ్చే సంగతి. ఈ దేశాల వీసాలు ఆగిపోవడం వలన, ఈ ఏడాది సెప్టెంబరు నాటికి కొత్తగా యాభై వేలకు పైగా గ్రీన్ కార్డ్ స్లాట్స్ ఖాళీ అవుతాయి. ఈ 75 దేశాలకు చెందినవారు గ్రీన్ కార్డ్ స్లాట్స్‌ను వినియోగించుకోలేరు. ఆ పరిణామం భారత్ వంటి దేశాల వారు త్వరగా గ్రీన్ కార్డులు పొందే ప్రక్రియను వేగవంతం చేయవచ్చు.


తెలుగు దిన పత్రిక https://aksharagalam.com

అక్షరగళం
నిజం..నిర్భయంగా

గ్రేటర్ -హైదరాబాద్




# లేని ప్లాట్లను సృష్టించారు.. రిజిస్ట్రేషన్లు చేపించేశారు





చెరువు యొక్క బఫర్ జోన్, ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న నిర్మాణం

- లేఅవుట్ లో లేని ప్లాట్లను ఉన్నట్లుగా చూపించారు
- పత్రాలు సృష్టించి.. గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్లు చేశారు
- సర్వే నెంబర్ మార్చి.. చెరువు ప్రభుత్వ భూమిలో అనుమతులు పొందారు
- గతంలో ఆర్డీఓ ఇచ్చిన రిపోర్టును పక్కన పెట్టారు ప్రస్తుత రెవిన్యూ అధికారులు
- ప్రభుత్వ భూమిలో అక్రమంగా కొనసాగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణం
- శేర్లింగంపల్లి హఫీజ్పేట్ సర్వేనెంబర్ 151 లో ఆక్రమణ పర్వం ఇది

**అక్షర గళం, శేరిలింగంపల్లి:**

ప్రైవేటు పట్టా భూములలో దశాబ్దాల క్రితం అప్పటి కూడా అనుమతులతో లేఅవుట్ ఏర్పాటు చేశారు. కాలక్రమమైన భూముల ధరలు అమాంతంగా పెరగడంతో ఇదే లేఅవుట్ పక్కనే ఉన్న చెరువు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిపై కన్నేశారు. ఇంకేముంది ప్రభుత్వ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ తో, అప్పటివరకు లేఅవుట్ లో లేని ప్లాటును ఉన్నట్లుగా చూపించడం, గిఫ్ట్ డీడ్ పేరిట రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం అనంతరం జిహెచ్ఎంసి అనుమతులతో భారీ భావన నిర్మాణానికి బాటలు వేసేశారు. శేర్లింగంపల్లి మండలం హఫీజ్ పెట్ సర్వే నెంబర్ 151 ప్రభుత్వ భూమిలో జరుగుతున్న ఆక్రమణ పర్వం ఇది.

**ఏం చేశారు అంటే..?**


హఫీజ్ పేట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు: 119 నుండి 126, 128 నుండి 137, 138/1, 138/2, 139 నుండి 150, 152 నుండి 156, 158 అదేవిధంగా చందానగర్ గ్రామ సర్వే నెంబర్ 287 లో ఉన్న భూములలో దీప్తిశ్రీ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఫేజ్ I, ఫేజ్ II, ఫేజ్ III యొక్క సవరించిన తుది లేఅవుట్ ఉన్నది. ఈ లేఅవుట్ లో ప్లాట్ నెంబర్ 513 నుంచి 517 వరకు ఉన్న ప్లాట్లకు అనుకొని సర్వేనెంబర్ 151 రేగులకుంట చెరువు భూమి ఉన్నది. ఇక్కడ ఉన్న ప్లాట్ నెంబర్ 513 కు బై నెంబర్ ప్లాటుగా పేర్కొంటూ అదేవిధంగా ప్లాట్ నెంబర్ 517 కు బై నెంబర్ పేర్కొంటూ 151 చెరువు, ప్రభుత్వ భూమిలో ప్లాట్లు ఉన్నట్లుగా పేర్కొన్నారు. వీటికి నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, దాని ద్వారా జిహెచ్ఎంసి అనుమతులకు దరఖాస్తు చేసుకోవడం అనంతరం శేర్లింగంపల్లి జోనల్ కార్యాలయం అనుమతులు మంజూరు చేయడం జరిగిందని చెబుతున్నారు.

**అసలైన లేఅవుట్ చూస్తే..**

ఆక్రమణదారులు లేని ప్లాట్లను సృష్టించి చేపడుతున్న నిర్మాణాలపై అనేక రకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. పక్కనే ఉన్న చెరువు యొక్క సర్వే నెంబర్ ను పేర్కొని నిర్మాణాలు చేస్తున్నారని, హుడా అప్రూవ్డ్ లేఔట్ కాపీని చూస్తే ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. అనుమతులు పొందిన లేఅవుట్ ఆకారాన్ని, అదేవిధంగా ప్రస్తుతం అక్కడ జరుగుతున్న నిర్మాణాల ఆకారాన్ని సాటిలైట్ చిత్రాలు ద్వారా పరిశీలిస్తే విషయం స్పష్టంగా అర్థం తీసుకోవచ్చని అంటున్నారు. స్పష్టమైన ఆధారాలు అందజేసిన అటు రెవెన్యూ అధికారులు కానీ ఇటు జిహెచ్ఎంసి అధికారులు కానీ పట్టించుకోకపోవడం వలన ప్రస్తుతం నిర్మాణం ఎటువంటి ఆటకం లేకుండా కొనసాగుతుందని ఆరోపిస్తున్నారు.

### నిషేధిత జాబితాలో సర్వేనెంబర్151

హఫీజ్ పేట్ గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 151లో 17 ఎకరాల 14 గుట్టల భూమి రేగులకుంట చెరువుగా రికార్డు అయి ఉన్నది. ఇటీవల అధికారులు రూపొందించి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు అందజేసిన రిపోర్టులో సైతం ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. సదరు భూమిని 22 A (1) (b) గా నమోదు చేసి నిషేధిత జాబితాలో ఉంచారు. ఇక హెచ్ఎండిఏ లెక్స్ వారు రూపొందించిన పత్రాలలో ఈ చెరువు 15 ఎకరాల 13 గుంటలుగా నమోదు చేశారు. మిగిలిన రెండు ఎకరాల భూమిని పేర్కొనకపోవడంతోనే కబ్జాదారులకు అవకాశం గా మారిందని చెబుతున్నారు. సి ఎస్ ఆర్ పథకం ద్వారా చెరువును అభివృద్ధి చేసే సమయంలో బఫర్ జోన్ ప్రాంతాన్ని విడిచిపెట్టి చేయడంతో అది కబ్జాకు మరింత ఊతం ఇచ్చినట్లుగా తెలుస్తుంది. అయితే చెరువు పరిధిలో తప్పుడు డాక్యుమెంట్లు, మోసపూరిత సర్వే నంబర్లతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు కనీస చర్య లేకపోవడం ఆందోళన కలిగించే అంశం.



దీప్తి శ్రీనగర్ అప్రూవ్డ్ లేఅవుట్ లో ప్లాట్ నెంబర్ 513 నుంచి 517 ల వద్దనే ఆక్రమణ నిర్మాణాలు.

| Form-II (Agricultural Lands) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Profarma for Furnishing Details of Properties Under Section 22-A (1) (b) of the Registration Act, 1908 for prohibition | | | | | | | | | |
| S.No. | Name of the District | Name of the Mandal | Name of the Village/Town | Sy.No. & Sub-Division (If any) | Plot No. | Town Sy.No. (If applicable) | House No. (If applicable) | Extent | State Government/ Central Government |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | Ranga Reddy | Serilingampally | Hafeezpet | 48 | - | - | - | 18-32 | Kagithamakunta Shikam Sarkari - State Government |
| 2 | Ranga Reddy | Serilingampally | Hafeezpet | 55 | - | - | - | 15-03 | Midikunta Shikam Sarkari - State Government |
| 3 | Ranga Reddy | Serilingampally | Hafeezpet | 67 | - | - | - | 3-39 | Rajmohdkunta Sarkari - State Government |
| 3 | Ranga Reddy | Serilingampally | Hafeezpet | 74 | - | - | - | 1-15 | Kabarastan Sarkari - State Government |
| 4 | Ranga Reddy | Serilingampally | Hafeezpet | 100 | - | - | - | 01-35 | Mangalivani Kunta - State Government |
| 5 | Ranga Reddy | Serilingampally | Hafeezpet | 104 | - | - | - | 14-39 | Kothakunta - State Government |
| 6 | Ranga Reddy | Serilingampally | Hafeezpet | 151 | - | - | - | 17-14 | Raygulakunta - State Government |

DC & TAHSILDAR SERILINGAMPALLY MANDAL — REVENUE DIVISIONAL OFFICER RAJENDRANAGAR DIVISION — ADDL.COLLECTOR (REV.) RANGA REDDY DISTRICT — COLLECTOR RANGAREDDY DISTRICT

హఫీజ్ పేట్ సర్వేనెంబర్ 151 లో 17 ఎకరాల 14 గుంటల భూమి రేగులకుంట చెరువు ప్రభుత్వ భూమిగా రికార్డు అయిన పత్రం



రేగులకుంట చెరువు

---



## యువ మహిళా న్యాయవాది స్వప్న ను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

- బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ముద్దం వెంకటేశం

**అక్షర గళం, హైదరాబాద్:** యువ మహిళా న్యాయవాది స్వప్న ను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ముద్దం వెంకటేశం డిమాండ్ చేశారు. యువ మహిళా న్యాయవాది స్వప్న హత్యను ఖండిస్తూ, బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ముద్దం వెంకటేశం , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ ల ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి హత్యకు గురైన మహిళా న్యాయవాది స్వప్న కి శ్రద్ధాంజలి ఘటించి, హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఫాస్ట్రాక్ట్ కోర్టు ఏర్పాటు చేసి త్వరగా న్యాయం జరిగేలా చూడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా న్యాయవాదుల చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అడుగుతూ, ఉద్యమాలు చేస్తున్న వారు స్పందించకుండా ఆలస్యం చేయడం వల్లనే న్యాయవాదులపై ఈ దాడులు హత్యలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని లేనిచో ఈ న్యాయవాదుల అందరూ ఉద్యమం ఉధృతం చేసి రిలే నిర నిరాహార దీక్షలు, పాదయాత్రలు, అసెంబ్లీ, సెక్రటేరియట్ , రాజభవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అనంతరం న్యాయవాదులందరు ర్యాలీగా బయలుదేరి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి న్యాయవాదుల చట్టం తీసుకురావడానికి సహకరించాలని అసెంబ్లీలో చర్చకు తీసుకరావాలని అదేవిదంగా చట్టం అమలు అయేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు భాస్కర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మల్లేష్, రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు అంజన్ రెడ్డి ,అశోక్, రవీందర్ రెడ్డి, జెపి మహేందర్, రవి కిరణ్, మురళి, నారాయణ రెడ్డి, డి. శ్రీనివాస్, జక్కుల జగన్, శ్రీశైలం,శ్రీకాంత్, భాను, మధు,రాజకుమార్, మహిళా న్యాయవాదులు ఎన్. మాధవి, రజిని , ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎస్సీ విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణలు వెంటనే జారీ చేయాలి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి :** విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు కోసం ఎస్సీ విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణలు వెంటనే జారీ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10వ తరగతి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పు అందించేందుకు అవసరమైన కుల, ధృవీకరణ పత్రాల నమోదు విషయంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఈఓ విజయ కుమారి, ఎల్డిఎం శివ ప్రసాద్ లతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.ఈ ప్రక్రియలో నమోదు నుండి జారీ వరకు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, అదే విధంగా సంబంధిత తహాసీల్దార్లతో సంప్రదించి ధృవపత్రాల జారీలో జాప్యం జరుగకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్, పోస్టల్ అకౌంట్ తెరిపించడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముందుగా జాప్యంలేకుండా స్థానిక విద్యార్థుల కుల, ఆదాయ ధృవీకరణలు పెండింగ్ లో లేకుండా చూడాలని అదేశించారు. పోస్టాఫీస్ లో 10 సంవత్సరాలు నిండిన విద్యార్థుల పేరు మీద వంద రూపాలయలతో అకౌంట్ ఓపెన్ చేసి స్కాలర్ షిప్ కొరకు అకౌంట్ వివరాలు అనుసంధానం చేయాలని, ఈ అకౌంట్ తెరవడానికి ఆధార్, పోన్ నంబరు ఉంటే చాలని వివరించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10 వతరగతి విద్యార్థులు అర్హులు , కుటుంబ ఆదాయం రూ. 2.5 లక్షల లోపు ఉండాలాన్నారు. ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణలతో పాటు బోనఫైడ్, పాస్ పోర్టు సైజ్ ఫోటో బ్యాంక్ అకౌంట్ / పోస్టల్ అకౌంట్ కలిగి ఉన్న విద్యార్థులుఈ పాస్ వెబ్ సైట్ https://www.tgepass.cgg.gov.in నందు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సందేహాలకు అదనపు కలెక్టర్ సలహాలు, సూచనలు అందించారు.



## ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యతను పెంపొందిస్తాయి

- బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్

**అక్షర గళం , కుత్బుల్లాపూర్ :** ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యతను పెంపొందిస్తాయని బి.ఆర్.ఎస్.ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ అన్నారు. సూరారం పరిధిలోని వైష్ణవి నగర్ లో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కె.పీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి సమృద్ధి కోసం స్వామివారి కృప ఉండాలని ప్రార్థించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాది రెడ్డి, వేమన రెడ్డి, మోహన్ శర్మ, వెంకట నరసయ్య, అప్ప రావు, నరేందర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాస్, రథం కుమార్, మాధవ రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, కోలా శ్రీకాంత్, ఫిరోజ్, బషీర్, మరియు భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సైబరాబాద్‌లో విజిబుల్ పోలీసింగ్ నిర్వాహణ

**అక్షర గళం, సైబరాబాద్:**

ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో చేతిలో లాఠీలతో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్‌హెచ్‌వో హరికృష్ణ రెడ్డి సిబ్బందితో కలిసి 9 ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. జన సమర్థం అధికంగా ఉన్న ప్రాంతాలు, నిర్జన ప్రాంతాలు, అలీజాపూర్ రోడ్డు తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు చేపట్టారు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెయిన్బో విస్టా జంక్షన్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇతర పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. నిరంతర పెట్రోలింగ్, వాహన తనిఖీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్ నిరంతరం కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు



(మొదటిపేజీ తరువాత)

విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు. తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ది పొందారు. 2014 తర్వాత కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ప్రజల ఐక్యత, సహకారంతోనే సమగ్ర అభివృద్ధి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



**అక్షర గళం , కుత్బుల్లాపూర్ :** ప్రజల ఐక్యత, సహకారంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్ చంద్రబోస్ నగర్‌లో నూతనంగా ఏర్పాటైన సంక్షేమ సంఘం కమిటీ వారు గురువారం ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని వారి నివాస కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలిశారు, వారిని ఎమ్మెల్యే అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఇటువంటి కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సుభాష్ చంద్రబోస్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మైలారం రాజశేఖర్(శేఖర్), అంజయ, ఇస్మాయిల్, సంజీవ్, సత్నారాయణ, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, వెంకటేష్, రాజు, వినయ్, నవీన్ సాగర్, క్రాంతి, నరేష్ చారి, నరేష్, ఫీరోజ్, మహబూబ్, ఆఫ్రోజ్, కైలాష్, వెంకట్, అరుణ్, అక్కిల్, పవన్, చంద్రమౌళి, విశాల్, చంద్రశేఖర్, నాగరాజ్, ఏజెస్, జహీర్, సల్మాన్, అర్బాజ్, మోలీ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా 2026

**అక్షర గళం, హైదరాబాద్:** ఒడిశా రాష్ట్రపు సంపన్నమైన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు , వంటకాల పరిమళాన్ని పరిచయం చేయడానికి ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా 2026 ఈ నెల 6, 7. 8 తేదీలలో మాదాపూర్లోని శిల్పరామంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సాంస్కృతిక మహోత్సవం ఒడిశా యొక్క కళ, హస్తకళలు, వంటకాలు , నృత్య సంప్రదాయాలను ఒకే వేదికపైకి తీసుకువస్తుందన్నారు. ఈ మేళాలో 30కి పైగా క్రాఫ్ట్ స్టాళ్లు ఒడిశా సంప్రదాయ హ్యాండ్లూమ్స్, హస్తకళలు , కళా వస్తువులను ప్రదర్శించనున్నాయి. అదనంగా, 20 ఫుడ్ స్టాళ్లు ఒరిజినల్ రుచికరమైన ఒడియా వంటకాలను సందర్శకులకు అందించనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి. కిషన్ రావు, ఎన్ఎండిసి మాజీ డైరెక్టర్ డి. కె. మోహంతి, రీనా దాస్, బిజినెస్ డెవలప్మెంట్ & ఆపరేషనల్ ప్రొఫెషనల్ సుబ్రత మోహంతి, ఐఆర్డిఎఐ మాజీ సభ్యులు సత్యజిత్ త్రిపాఠి , మాజీ ఐఏఎస్ బి. పి. ఆచార్య, స్వైన్, సీనియర్ కార్డియాలజిస్ట్, అపోలో హాస్పిటల్ డా. సునీల్, పాణిగ్రహి, సీనియర్ న్యూరోసర్జన్, కిమ్స్ డా. మనస్, సెల్ఫ్ & సీరియల్ ఎంట్రప్రెన్యూర్ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మోహంతి, హోలిస్టిక్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డా. వి. ఎస్. రామచంద్రన్, ఐపీఎస్ సౌమ్య మిశ్రా, యశోద హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డా. భరత్ పురోహిత్, ఎన్టీపీసీ జీఎం సూర్య నారాయణ పాణిగ్రహి, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులు హజరు కానున్నట్లు తెలిపారు. ఈ మేళాలో ప్రధాన ఆకర్షణగా భవ్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఒడిస్సీ, కథక్, సంబల్పురి, గిరిజన జానపద నృత్యాలు వంటి శాస్త్రీయ మరియు జానపద నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించనున్నాయి. ప్రముఖ ప్రిన్స్ డాన్స్ గ్రూప్ ప్రత్యేక ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రసిద్ధ గాయనీమణులు అమృతా నాయక్, ఈశ్వరి బెహెరా సహా పలువురు ప్రతిభావంతులైన గాయకులు, నర్తకులు తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనున్నారు. ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా 2026 ఒడిశా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ అన్ని వయసుల వారికి గుర్తుండిపోయే అనుభూతిని అందించనుంది. కళాభిమానులు, సంస్కృతి ప్రేమికులు , ఆహార ప్రియులందరూ ఈ రంగుల పండుగలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు ఆహ్వానించారు.

# పోగోట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ను బాధితురాలికి అప్పగింత

**అక్షర గళం, (కూకట్ పల్లి ):** పోగోట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ను జగద్గిరిగుట్ట పోలీసులు సకాలంలో స్పందించి గుర్తించి, బాధితురాలికి అప్పగించారు. వివరాల్లోకి వెళ్ళితే.... కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న మహిళ, అధికారిక కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట పరిధిలోని గాంధీ హైట్స్ వద్ద స్కూటీపై ప్రయాణిస్తున్న సమయంలో ఆమె తన హ్యాండ్ బ్యాగును పోగొట్టుకున్నారు. బ్యాగులో మొబైల్ ఫోన్ ఉండడంతో ఎవరైనా యూపీఐ ద్వారా అకౌంట్‌లోని నగదు విత్ డ్రా చేస్తారేమో అని ఆందోళన చెందారు.ఈ విషయమై ఆమె జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట క్రైమ్ విభాగం పోలీసులు డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ పి. నరేందర్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తక్కువ సమయంలోనే తన బ్యాగును గుర్తించి, బాధితురాలికి అప్పగించారు. అయితే బ్యాగ్ లోని మొబైల్ ఫోన్ తో సహా.. తన అకౌంట్‌లో నగదుతో పాటు ఇతర విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ఉండటంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# మరోసారి అవకాశం ఇవ్వండి.. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం..

- తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 05 (అక్షర గళం):** మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి ఆమనగల్లు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో బిజెపి అభ్యర్థి ఎర్రవోలు మహేష్‌కు మద్దతుగా జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి ఓటర్లను కలిసి, తమ అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు వేసి మహేష్ ను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే మునిసిపాలిటీల అభివృద్ధి సాధ్యమని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, స్థానికంగా కేంద్ర మంత్రుల సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వదని అన్నారు. రెండేళ్లకు పైగా మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా వినియోగించలేదని అన్నారు. అందుకే ఆమనగల్లు అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించి మరోసారి మున్సిపాలిటీని బిజెపి పరం చేయాలని ఆచారి ఓటర్లకు విన్నవించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కెకె, ఉపసర్పంచ్ వరకుప్పల శ్రీనివాస్, జజ్జేల ఆనంద్, శ్రీను, పురుగుల శివ, దాస్యం వంశీ, చింటూ, సాయి, సతీష్, శ్రీకాంత్, రమేష్, సురేష్, మహేష్ తదితరులు ఉన్నారు.



# ప్రజా సేవ కోసమే బరిలో నిలిచా

- ఐదో వార్డు అభ్యర్థి పాపిశెట్టి రాము

**ఆమనగల్లు, ఫిబ్రవరి 05 (అక్షర గళం):** ప్రజా సేవ చేయాలన్న లక్ష్యంతోనే కౌన్సిలర్ గా బరిలో నిలిచానని, తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని 5వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి పాపిశెట్టి రాము అన్నారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. 11న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటువేసి తనను కౌన్సిలర్ గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రతి ఏడాది ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండరు ఇస్తామని చెప్పి మాట తప్పిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి తనను అత్యధిక మెజారిటీతో ఐదో వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. ఆశీర్వదించి గెలిపిస్తే వార్డులో డ్రెయినేజీ, తాగునీరు, వీధి లైట్ల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని అన్నారు. కార్యక్రమంలో సింగంపల్లి సర్పంచ్ సత్యనారాయణ, శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్, లండం యాదయ్య, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, పూసల భాస్కర్, ధార యాదయ్య, కార్తీక్, శ్రీ రాములు, రాఘవేందర్, చింటూ, భరత్, శివ, కృష్ణ, జంగయ్య తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**యాచారం, అక్షరగళం,:-** మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామపంచాయతీకి అనుబంధమైన మంగలిగడ్డ తండాకు చెందిన నేనావత్ మోతిలాల్ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న సురిగి చంద్రయ్య గౌడ్ మృతుడు మోతిలాల్ కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో 11 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నందు, సముద్రాల ప్రవీణ్, నీలం శ్రీకాంత్, మహేందర్, రాజేష్ తదితరులున్నారు.





# విద్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

**అక్షర గళం, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్య రంగానికి అరకొర నిధులు మాత్రమే కేటాయిస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. గురువారం బాలల హక్కుల పరిరక్షణ వేదిక-తెలంగాణ ఆధ్వర్యంలో, సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విద్యకు 20 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది "రైసింగ్ తెలంగాణ కాదు... ఫాలింగ్ తెలంగాణ" అని వ్యాఖ్యానించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని అన్నారు.విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం వెచ్చించే ఖర్చులను వ్యయంగా చూడకూడదని, అవి రాష్ట్ర భవిష్యత్తుకు పెట్టుబడులుగా భావించాలని దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అవసరమైన నిధులు లేకుండా పోయాయని, మరోవైపు ప్రైవేటు పాఠశాలలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడితనం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ బడులకు నిధులు లేకపోవడం, ప్రైవేటు బడులపై నియంత్రణ లేకపోవడం వల్ల విద్య రంగం గందరగోళ స్థితికి చేరుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే ప్రజాపాలన, పారదర్శకత కేవలం మాటలకే పరిమితమైందని, హామీలు నెరవేర్చకుండా దాటవేత ధోరణిని అవలంబిస్తోందని విమర్శించారు.ప్రభుత్వానికి నిజాయితీ లేదని, అందుకే కేంద్రం నుంచి నిధులు రావడం లేదని ఆయన ఆరోపించారు. నిజాయితీ లేకపోవడం, నిధుల కొరత, నియంత్రణ లేకపోవడం కలిసి విద్య రంగంలో విచ్చలవిడితనానికి దారితీస్తున్నాయని అన్నారు.మార్పు అని చెప్పే కాంగ్రెస్ నాయకులు, ఆ మార్పుకు తగిన విధంగా ఒక స్పష్టమైన విధానాన్ని రూపొందించేందుకు సమయం ఇవ్వడం లేదని దాసోజు శ్రవణ్ విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచినా ఇప్పటివరకు ఒక్క విద్యా విధానం కూడా రూపొందించకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు.మెస్సితో ఫుట్‌బాల్ ఆడేందుకు, ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించేందుకు బడ్జెట్ కేటాయించే ప్రభుత్వం, విద్య రంగానికి మాత్రం తగిన నిధులు కేటాయించడం లేదని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ కాకపోయినా అజారుద్దీన్‌ను మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించిన ప్రభుత్వం, ప్రొఫెసర్ కోదండరామ్‌కు విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ప్రొఫెసర్ కోదండరామ్‌ను విద్యాశాఖ మంత్రిగా నియమిస్తే వచ్చే నష్టం ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి వేల కోట్లు ఖర్చు చేసి హార్డ్‌వేర్ యూనివర్సిటీలో తరగతులకు హాజరవుతున్నారని, కానీ రాష్ట్రంలోని పేద విద్యార్థుల కోసం మాత్రం తగిన నిధులు కేటాయించడం లేదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్రంగా విమర్శించారు.



# శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య

**అక్షర గళం, తుర్కపల్లి :** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు విజిబుల్ పోలీసింగ్, శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి :** ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఈ నెల 7న స్పెషల్ కౌన్సిల్ లెవల్ అనుమతి ఇచ్చారని అధికారులు తెలిపారు. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా లోని ఎల్లంపేట్, అలియాబాద్ మరియు మూడుచింతల పల్లిలో ఓటు హక్కు కలిగి ఉండి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు మరియు పోలీసు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన సౌకర్య కేంద్రంను మున్సిపల్ కార్యాలంలో ఈ నెల 07, 08 వ తేదీలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో ఎన్నికల విధుల్లో నియమించబడిన ఉద్యోగులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవలసిందిగా కోరారు. అదేవిదంగా పోటీలో ఉన్న అభ్యర్థుల ఏజెంట్ లు కూడా మున్సిపల్ కార్యాలంలో హాజరు కావాలని తెలిపారు.





# మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం..

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**ఆమనగల్లు, ఫిబ్రవరి 05 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 11వ వార్డు అభ్యర్థి నల్లబోతుల అంజలి, 14వ వార్డు అభ్యర్థి కాలే మల్లయ్య, 15వ వార్డు అభ్యర్థి అవ్వారి రేవతి శివలింగం గెలుపు కోసం గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వార్డు ప్రజలు సాదరంగా ఆహ్వానించగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు.. ఇంటింటి ప్రచారం అనంతరం ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థులు అహర్నిశలు కష్టపడుతూ ప్రజల మధ్య నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకులు అని తెలిపారు. ఆమనగల్లు పట్టణ అభివృద్ధి కోసం నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి అభివృద్ధి వైపుగా నడిపించడం జరుగుతుందన్నారు. మేము బలపరిచిన అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు 6 గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం, సన్న బియ్యం, రేషన్ కార్డులు, సబ్సిడీలో వంటగ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇలా అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన అందించడం లబ్ధిదారులకు జరుగుతుంది అని పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మండ్లి రాములు, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, మాజీ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, నిట్ట నారాయణ, అబ్దుల్ అలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, కుమార్ గౌడ్, నాజర్, రఫీ, గాజుల శ్రీను, గోల్డ్ రాము, శివ తదితరులు ఉన్నారు.



# అన్నా.. కలిసే ప్రచారం చేద్దామా..

**ఆమనగల్లు, ఫిబ్రవరి 05 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కాలే మల్లయ్య కు మద్దతుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బీజేపీ అభ్యర్థి మొక్తల వెంకటయ్య కు మద్దతుగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ప్రచారం చేస్తున్నారు. గురువారం వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ప్రత్యర్థులిద్దరూ ఎదురుపడ్డారు. ఇద్దరూ సరదాగా నవ్వుకుంటూ షేక్ హ్యాండ్ ఇచ్చుకొన్నారు.



# సీనియర్ నాయకుడు ఖలీల్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

**ఆమనగల్లు, ఫిబ్రవరి 05 (అక్షర గళం):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎంఏ ఖలీల్ అనారోగ్యానికి గురయ్యారు. హైదరాబాద్ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల ఇంటికి చేరుకున్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం భాగంగా ఈ విషయం తెలుసుకొని ఖలీల్ ను పరామర్శించారు. ఆయన యోగ క్షేమల గురించి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా యువ నాయకుడు రఫీ కుమారుడు రూమన్ ' అటిజం' అనే వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ, కండె సాయి తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య

**వెల్దండ ఫిబ్రవరి 05 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన పుట్ట యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని చికిత్స పొందుతూ మృతి చెందాడు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు అనంతరం మృతుని కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి అందజేశారు మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి వార్డు నెంబర్ సభ్యులు శేఖర్ యువ నాయకులు మట్ట శ్రీను గౌడ్ మావిళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# సీఎం కప్ క్రీడలను వినియోగించుకోవాలి ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి

**వెల్దండ ఫిబ్రవరి 05 (అక్షర గళం):**


సీఎం కప్ క్రీడలను క్రీడాకారులు వినియోగించుకోవాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు వెల్దండ మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి ప్రారంభించారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

**తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి సునీత ప్రభాకర్**

**కల్వకుర్తి ఫిబ్రవరి 5 (అక్షర గళం):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ ఇశ్రాయపల్లి గ్రామానికి చెందిన రాశులపల్లి రాములయ్య గురువారం మృతి చెందాడు ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ స్థానుభూతిని తెలుపుతూ స్థానిక నాయకుల ద్వారా తక్షణ ఆర్థిక సహాయం కింద ₹3,000 అందజేశారు అదేవిధంగా శతాబ్ది టౌన్షిప్ ఎండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి 4000 స్థానిక నాయకుల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో వెల్జాన్ మాజీ గ్రామ ఉప సర్పంచ్ ఎం ఏ అజీజ్ ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు, కసిరెడ్డి ప్రకాశ్ రెడ్డి శ్రీశైలం సాయికిరణ్ శ్రీశైలం నరేష్ ప్రసాద్ నవీన్ మహేష్ వెంకటేష్ బాలస్వామి ఎద్దుల వెంకటేష్ బాలకృష్ణ నరేష్ రాములయ్య లక్ష్మయ్య జంగయ్య తదితరులు ఉన్నారు.





# కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించండి

- కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలు అభివృద్ధికి దూరం.
- మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి నల్లాలు.
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.

**కల్వకుర్తి ఫిబ్రవరి 5 ( అక్షర గళం ):**

రాష్ట్రంలో 6 గ్యారంటీల అడ్డగోలు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో గ్రామపంచాయతీలకు మున్సిపాలిటీలకు పదవి కాలం పూర్తి అయినప్పటికీ సంవత్సరం కాలంగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో మున్సిపాటిలలో అభివృద్ధి కుంటుపడిందని ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని గత తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిలను అభివృద్ధి చేశామని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారాన్ని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు విజితా రెడ్డి, సింగం విజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ లతో కలిసి పట్టణంలోని 2 3 వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థులు సువర్ణ దేవేందర్ నాయక్, రాము నాయక్ అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీటి పథకాన్ని అందించిన అపర భగీరథుడు కె సిఆర్ అని అన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని పేర్కొన్నారు. 2 3 వార్డుల్లో అభివృద్ధి కొనసాగాలంటే అనుభవం కలిగిన సువర్ణ దేవేంద్ర నాయక్ నాయకులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అభివృద్ధి సంక్షేమ కోసం కెసిఆర్ పాలన కావాలంటే కల్వకుర్తి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో బి ఆర్ఎస్ అభ్యర్థులను కౌన్సిలర్లగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఒక హోటల్లో పూరీలు వేసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి

**ఆమనగల్లు ఫిబ్రవరి 04 (అక్షర గళం):** ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంట ప్రలోభాలకు గురికావద్దని, ఎన్నికల నియమావళిని పాటించాలని మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి కోరారు. మున్సిపల్ ఎన్నికల భాగంగా గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విఠాయిపల్లి చెక్ పోస్ట్ ,జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి, ఆమనగలు సీఐ జానకిరామ్ రెడ్డితో కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్సైలు వెంకటేష్, సీతారామరెడ్డి తదితరులు ఉన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ

# కల్వ హరికృష్ణ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి ఫిబ్రవరి 5 (అక్షర గళం):** వాసవి క్లబ్ ఇంటssర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కల్వ హరికృష్ణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు కల్వ హరికృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులతో పాటు పలువురు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో కల్వ హరికృష్ణ కీలక పాత్ర పోషించారని ఆయన చేసిన సేవలు గుర్తింపుగా వాసవి క్లబ్ జాయింట్ సెక్రటరీ గ పదవి చేపడుతున్నారు.sss







# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- ఎనిమిదవ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి లలిత గణేష్ యాదవ్

**కల్వకుర్తి ఫిబ్రవరి 5 (అక్షర గళం):** ఒక్క అవకాశం ఇవ్వండి అని అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ ఇండిపెండెంట్ అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ అన్నారు గురువారం ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి తమకు ఓటు వేసి గెలిపిస్తే సుభాష్ నగర్ కాలనీ అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు కాలనీలో అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిర్మాణం కోసం మౌలిక వసతుల సౌకర్యం కోసం ఎన్నికల్లో గెలిపిస్తే పోరాడి అభివృద్ధి కోసం పాటుపడుతానని ఒకసారి ఆశీర్వదించాలని ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తును ఓటర్లకు చూయించి విజ్ఞప్తి చేశారు ప్రచారంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రైతులకు పంటలపై అవగాహన శిక్షణ కల్పించడం

- రైతులకు మేలు జరుగుతుంది
- పడకల్ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 5(అక్షర గళం):** రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా పంటలపై అవగాహన శిక్షణ ద్వారా ఎంతో లాభసాటిగా ఆదాయం సమ కోరుతుందని పడకల్ గ్రామ సర్పంచ్ జోకురి సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల ఆయిల్స్ (ఎన్.ఎం.ఈ.ఓ ఓఎస్) పథకం కింద ప్రొద్దు తిరుగుడు పంట సాగు పై గురువారం రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉష అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆమనగల్ ఏ డి ఏ శోభారాణి కెవికె శాస్త్రవేత్త హిమబిందువు ఉపసర్పంచ్ రాఘవేందర్ మాజీ ఎంపీటీసీ నరసమ్మ తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి గ్రామ వార్డు సభ్యులు వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని ఏ ఈ ఓ శ్రీనాథ్ త్రైలోక్య గ్రామంలోని సుమారు 20 మంది రైతుల పొలాలను సందర్శించి ప్రొద్దుతిరుగుడు పంట స్థితిని పరిశీలించారు శిక్షణ భాగంలో విత్తనాల ఎంపిక సరైన సమయం ఎరువులు వినియోగం వీటిపై నిర్వాహన పురుగు రోగ నియంత్రణ అధిక దిగుబడి సాధించే ఆధునిక పద్ధతులపై వివరంగా తెలియజేశారు. నూనె గింజల పంట సాగు ద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. 50 మంది రైతులు పాల్గొని వ్యవసాయ అధికారుల సూచన పట్ల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





# ఆశీర్వదించండి ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతా

- ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కడారి పద్మ

**కల్వకుర్తి ఫిబ్రవరి 5 (అక్షర గళం):** మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ తరపునుండి పోటీ చేస్తున్నానని ఓటు వేసి గెలిపించాలని వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కడారి పద్మ అన్నారు గురువారం ఇంటింట ప్రచారాన్ని కార్యకర్తలతో నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు కాలనీవాసులతో మాట్లాడుతూ ఎనిమిదవ వార్డు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రెండు కోట్లతో అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తయ్యాయని మరోసారి తనను ఆశీర్వదించి గెలిపించాలని అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని ఎన్నికల్లో గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి పరుస్తానని అహ్లాద వాతావరణం కోసం పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు ఇప్పటికే వార్డు లో బస్తీ దావకాన ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల రామకృష్ణ హిమాయత్ ఖాదర్ టైలర్ మహమ్మద్ రవి హుస్సేన్ శరత్ రెడ్డి సాయి హర్షు లక్ష్మయ్య కాంగ్రెస్ యువ నాయకులు కడారి సంతు యాదవ్ పాల్గొన్నారు.



# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ




ఐసీసీ అండర్ 19 ప్రపంచ కప్‌లో వైభవ్ సూర్య వంశీ చరిత్ర సృష్టించాడు. భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మన్‌గా అతను నిలిచాడు. బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్, హరారేలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఐసీసీ పురుషుల అండర్ 19 ప్రపంచ కప్ 2026 సెమీఫైనల్‌లో భారతదేశం తరపున ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. 33 బంతుల్లో 68 పరుగుల ఇన్నింగ్స్‌లో అతను నాలుగు సిక్సర్లు బాదాడు. సూర్యవంశీ నాలుగు సిక్సర్లతో అండర్ 19 ప్రపంచ కప్‌లో అతని మొత్తం 15 సిక్సర్లు బాదారు, సంజు సామ్‌సన్ 13 గౌరవ్ ధీమాన్ 12 సిక్సర్ల రికార్డు కంటే మూడు ఎక్కువ. భారతదేశం సెమీఫైనల్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. 014 టీ20 ప్రపంచ కప్‌లో సంజు సామ్‌సన్ భారత దేశం తరపున ఆరు మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టగా, ధీమాన్ రెండు ఎడిషన్‌లలో (2004, 2006) 13 మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ, అండర్ 19 ప్రపంచ కప్‌లో భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన సామ్ సన్ రికార్డును బద్దలు కొట్టడంతో పాటు, అండర్ 19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో భారత జట్టు తరపున అత్యధిక సిక్సర్లు బాదిన మాజీ రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు. అండర్ 19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు న్యూజిలాండ్‌కు చెందిన ఫిన్ అలెన్, దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రూయిస్ పేరిట ఉంది. అలెన్ రెండు ఎడిషన్లలో (2016, 2018) న్యూజిలాండ్ తరపున 12 మ్యాచ్‌లు ఆడి 18 సిక్సర్లు బాదగా, 2022 ఎడిషన్‌లో బ్రూయిస్ 18 సిక్సర్లు బాదాడు. ఫైనల్‌లో వైభవ్ అలెన్ రికార్డును బద్దలు కొట్టగలడు. అతనికి ఇప్పుడు నాలుగు సిక్సర్లు అవసరం. ఐసిసి పురుషుల అండర్ 19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు బ్రూయిస్ పేరుపై ఉంది. 2022 అండర్ 19 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా తరపున ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ ఆరు మ్యాచ్‌ల్లో 18 సిక్సర్లు కొట్టాడు. బుధవారం 311 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సూర్యవంశీకి బ్లూ జట్టు 50 పరుగుల మార్కును దాటడానికి కేవలం 24 బంతులు మాత్రమే అవసరం అయ్యాయి. అతను ఆరోన్ జార్జ్‌తో కలిసి 9.3 ఓవర్లలో మొదటి వికెట్‌కు 90 పరుగులు జోడించాడు.

# రెండోసారి టైటిల్ పై ఆర్సీబీ గురి



మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఎడిషన్ ఆఖరి ఘట్టానికి చేరుకుంది. గురువారం వడోదర వేదికగా జరగనున్న ఫైనల్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఢిల్లీ క్యాపిటల్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ లీగ్?లో ఆర్సీబీ తొలి నుంచీ అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్?కు చేరుకోగా, ఢిల్లీ పేలవంగా ప్రారంభించినా తర్వాత పుంజుకొని మరోసారి ఫైనల్?కు చేరింది. ఈ క్రమంలో ఇరుజట్లు ఛాంపియన్?గా నిలవాలని ఉవ్విళ్లూరుతున్నాయి.డబ్ల్యూపీఎల్ హిస్టరీలో ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా నాలుగోసారి ఫైనల్ చేరడం విశేషం. ఢిల్లీ తొలి ఎడిషన్? నుంచి (2023, 2024, 2025, 2026) వరుసగా నాలుగుసార్లు టైటిల్ పోరుకు అర్హత సాధించింది. ఏ జట్టు కూడా ఇన్నిసార్లు ఫైనల్?కు చేరలేదు. అయితే దురదృష్టవశాత్తు గతంలో ఫైనల్ చేరిన మూడుసార్లూ తుది మెట్టుపై బోల్తా కొట్టి రన్నరప్?తోనే సరిపెట్టుకుంది. దీంతో ఎలాగైనా ఈసారి డబ్ల్యూపీఎల్ ఛాంపియన్?గా నిలవాలని ఢిల్లీ తహతహలాడుతోంది. గతంలో చేసిన తప్పిదాలను రిపీట్ చేయకుండా ఆర్సీబీని మట్టికరిపించి టైటిల్ ముద్దాడాలని ఢిల్లీ ఆశిస్తుంది. కొత్త కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ నాయకత్వంలో ఢిల్లీ బలంగానే కనిపిస్తుంది. బ్యాటింగ్?లో లీసెల్ లీ, షఫాలీ వర్మ లారా వోల్వార్డ్ కీలకం కానున్నారు. బౌలింగ్‌లో చినాల్ హెన్రీ, నందిని శర్మ ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నారు. మరి ఈసారైనా అందని ద్రాక్షలా ఉన్న డబ్ల్యూపీఎల్ కప్పు ఢిల్లీ వశం అవుతుందా? లేదా చూడాలి! మరోవైపు ఉన్న ఆర్సీబీ అత్యంత పటిష్ఠమైన జట్టు. ఈ సీజన్?లో వరుసగా ఐదు విజయాలతో అందరికంటే ముందే ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. అదే జోరుతో ఆడిన ఆర్సీబీ టేబుల్?లో టాపర్?గా నిలిచి ఫైనల్?కు చేరుకుంది. ఈ ఫైనల్?లోనూ ఢిల్లీపై నెగ్గి అరుదైన ఘనత సొంతం చేసుకోవాలని ఆర్సీబీ భావిస్తుంది. ఇప్పటిదాకా డబ్ల్యూపీఎల్ మూడు సీజన్లు జరగ్గా అందులో రెండు ముంబయి (2023, 2025), ఒకసారి ఆర్సీబీ (2024) ఛాంపియన్లుగా నిలిచాయి. ఇప్పుడు మరోసారి విజేతగా నెగ్గి అత్యధికసార్లు టైటిల్ నెగ్గిన జట్టుగా ముంబయి సరసన నిలిచేందుకు ఆర్సీబీ ప్రయత్నిస్తుంది. స్మృతి మంధాన కెప్టెన్సీలో ఆర్సీబీ బలంగా ఉంది. మంధానతోపాటు రిచా ఘోష్, జార్జియా వోల్, హారిస్ వంటి బ్యాటర్లు, నదైన్ డి క్లార్క్, సాయిలి సత్ఘారే బౌలింగ్?లో సత్తా చాటుతున్నారు. ఇప్పటిదాకా ఆర్సీబీ ఢిల్లీ జట్ల మధ్య మొత్తం తొమ్మిది మ్యాచ్‌లు జరిగాయి. ఈ హెడ్ టు హెడ్ ఫైట్?లో ఆర్సీబీపై ఢిల్లీదే పైచేయిగా ఉంది. ఢిల్లీ ఆరు మ్యాచ్‌లలో గెలిచింది. బెంగళూరు మూడు మ్యాచ్‌లు నెగ్గింది. ఈ సీజన్?లో లీగ్ దశలో రెండుసార్లు తలపడగా, ఇరుజట్లు ఒక్కో మ్యాచ్ నెగ్గాయి. వడోదరలోని కోటంబి స్టేడియంలోని పిచ్ ఈ సీజన్ ప్రారంభంలో నెమ్మదిగా ఉంది. దీంతో పరుగులు సాధించడం కష్టమైంది. అయితే గత కొన్ని మ్యాచ్‌లలో పిచ్ మారింగి. బ్యాటర్లకు సహకరిస్తుంది. దీంతో భారీ ఛేజింగ్?లు కూడా నమోదు అవుతున్నాయి. తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 150160 పరుగులు. స్పిన్నర్లకు కూడా కొంతమేర పిచ్ సహకరిస్తుంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకునే ఛాన్స్ ఉంది.

# భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదు



## భారత్?తో మ్యాచ్? బహిష్కరణపై పాక్ ప్రధాని

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో ఫిబ్రవరి 15న జరగబోయే మ్యాచ్‌లో ఆడబోమని పాక్ ఇప్పటికే స్పష్టం చేసింది. టోర్నీలోని మిగతా మ్యాచ్‌లు ఆడతామని, ఇండియాతో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు దాయాది దేశం ప్రకటించింది. అయితే తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా భారత్?తో తాము మ్యాచ్ ఆడబోమని తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్?లో జరిగిన ఫెడరల్ క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'టీ20 వరల్డ్‌కప్ విషయంలో మేం స్పష్టమైన వైఖరి తీసుకున్నాం. భారత్‌తో మ్యాచ్ ఆడకూడదని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించాం. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదు. అయినా ఇది సరైన నిర్ణయమే' అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. అంతకుముందు పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఎలాంటి కారణం చెప్పకుండా భారత్?తో జరిగే మ్యాచ్?లో తమ జట్టు మైదానంలోకి దిగదు అని పేర్కొంది. ఈ విషయాన్ని ఎక్స్? వేదికగా ప్రకటించింది. టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో జరిగే గ్రూప్‌దశ మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ నిర్ణయించిందని తెలిపింది. ఈ ప్రకటనపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'ఎంపికచేసుకుని మ్యాచ్‌లు ఆడటం గ్లోబల్ టోర్నమెంట్ స్ఫూర్తికి విరుద్ధం. అన్ని అర్హత పొందిన జట్లు షెడ్యూల్ ప్రకారం ఆడాల్సిందే. ఇది క్రికెట్ సమగ్రత, న్యాయం, పోటీ తత్వాన్ని దెబ్బతీస్తుంది. జాతీయ విధాన విషయాలలో ప్రభుత్వాల పాత్రలను ఐసిసి గౌరవిస్తుంది. అయినప్పటికీ ఈ నిర్ణయం ప్రపంచ క్రీడకు లేదా పాకిస్థాన్?లోని లక్షలాది మంది అభిమానుల సంక్షేమానికి అనుకూలంగా లేదు. పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తన సొంత దేశంలో క్రికెట్‌కు ఉన్న ముఖ్యమైన, దీర్ఘకాలిక ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఐసిసి ఆశిస్తోంది. ఎందుకంటే ఇది ప్రపంచ క్రికెట్ పర్యావరణ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పీసీబీ అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని ఆశిస్తున్నాం' అని ఐసీసీ పేర్కొంది. భద్రతా కారణాలంటూ భారత్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. భారత్?లో భారత్?లో జరగాల్సి ఉన్న తమ మ్యాచ్?ల ?వేదిక మార్చాలని కోరింది. అయితే దీనిని ఐసీసీ తోసిపుచ్చింది. షెడ్యూల్ ప్రకారమే బంగ్లాదేశ్? జట్టు భారత్?లో మ్యాచ్?లు ఆడాల్సిందేనని స్పష్టం చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్ టోర్నీ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. ఐసీసీ స్కాట్లాండ్‌ను ప్రత్యామ్నాయ జట్టుగా తీసుకుంది. వరల్డ్ కప్ చరిత్రలో జట్లు ఆడటానికి నిరాకరించడం ఇది మొదటిసారి కాదు. 1996లో భద్రతా కారణాల దృష్ట్యా ఆస్ట్రేలియా, వెస్ట్?ఇండీస్ జట్లు శ్రీలంకలో ఆడేందుకు నో చెప్పాయి. 2003లో ఇంగ్లాండ్ జింబాబ్వేతో, న్యూజిలాండ్ కెన్యాలో ఆడేందుకు నిరాకరించాయి. ఆ సమయాల్లో కూడా ఐసీసీ నిబంధనల ప్రకారం ప్రత్యర్థి జట్లకే పాయింట్లు కేటాయించారు. ఇటీవల జింబాబ్వే, న్యూజిలాండ్ అండర్ 19 జట్లు కూడా ఇదే తరహాలో తప్పుకున్నప్పుడు ఐసీసీ కఠినంగానే వ్యవహరించింది. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ప్రసారదారులకు, స్పాన్సర్లకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. 2012 నుండి ఐసీసీ కావాలనే ఈ రెండు జట్లను ఒకే గ్రూప్‌లో ఉంచుతూ వస్తోంది. ఇప్పుడు పాక్ బహిష్కరణ వల్ల కేవలం పాయింట్లే కాకుండా క్రికెట్ ప్రపంచానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. పరుగులు, వికెట్లతో తేలాల్సిన ఈ మ్యాచ్ ఇప్పుడు నిబంధనల పుస్తకాలతో ముగియనుండటం క్రికెట్ ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేస్తోంది. ఇక పాక్ తీసుకున్న ఈ రిస్క్ ఆ జట్టు భవిష్యత్తును ప్రమాదంలో పడేలా ఉంది. మరి ఐసీసీ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

# వరల్డ్ కప్ ఆడడం నా కల



## టీమిండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ

టీమిండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ రీఎంట్రీలో దుమ్ము దులిపేశాడు. గతేడాది డిసెంబర్?లో గాయపడ్డ తిలక్, ఇటీవలే కోలుకొని టీమఇండియా వరల్డ్?కప్? జట్టుతో చేరాడు. వచ్చీ రాగానే బుధవారం సౌతాఫ్రికాతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్?లో మెరుపులు మెరిపించాడు. 19 బంతుల్లోనే 45 పరుగులు బాదాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తన రికవరీ గురించి మాట్లాడాడు. తాను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదని అన్నాడు. దీనికి ఎంతగానో తోడ్పడిన బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?కు తిలక్ థాంక్స్ చెప్పాడు. ఈ మేరకు బీసీసీఐ అతడు మాట్లాడిన వీడియోను షేర్ చేసింది. 'నిజాయితీగా చెప్పాలంటే, నేను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదు. ఇందుకు బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?కు ధన్యవాదాలు. ప్రపంచ కప్‌లో ఆడటం నా డ్రీమ్ అని ఎప్పుడూ చెబుతుంటాను. నేను మైదానంలోకి రాగేనే అందరూ 'తిలక్ తిలక' అని అరుస్తున్నారు. అది నేను అస్సలు ఊహించలేదు. ఆ మూమెంట్?ను నేను నిజంగా ఆస్వాదించా. నేను నడుస్తున్నప్పుడు అది నాకు ఉత్సాహాన్నిచ్చింది. ఇషాన్, అభిషేక్?తోపాటు మిగిలిన వాళ్లు బ్యాటింగ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించాను. అందుకే నేనూ భారీ షాట్లు కొట్టగలనని అనిపించింది' అని తిలక్ వర్మ అన్నాడు. 'వార్మప్ మ్యాచ్‌కు ఇంత భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని నేను ఊహించలేదు. స్టేడియం పూర్తిగా నిండిపోయింది. ఇది కేవలం వార్మప్ గేమ్. అయినప్పటికీ అద్భుతంగా అనిపించింది. అందరికీ ధన్యవాదాలు. వాతావరణం నిజంగా అద్భుతంగా ఉంది' అని తిలక్ పేర్కొన్నాడు. వార్మప్ మ్యాచ్‌లో భారత్? తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో టీమఇండియా 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ అభిషేక్ శర్మ జట్టుకు మంచి పునాది వేశారు. వీళ్ల విధ్వంసానికి టీమఇండియా తొలి ఆరు ఓవర్లలో 80/1కి స్కోర్?తో పటిష్ఠ స్థితికి చేరుకుంది. ఇషాన్ కేవలం 20 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అన్రీచ్ నోకియా వేసిన ఓ ఓవర్లో ఇషాన్ వరుసగా 6, 6, 4, 6 బాదాడు. ఇక తిలక్ వర్మ (45 పరుగులు: 19 బంతుల్లో; 3ఇ4, 3ఇ6), అక్షర్ పటేల్ (35 పరుగులు నాటౌట్; 23 బంతుల్లో 2ఇ4, 2ఇ6), సూర్యకుమార్ (30 పరుగులు; 16 బంతుల్లో 2ఇ4, 2ఇ6), హార్దిక్ పాండ్య (30 పరుగులు; 10 బంతుల్లో 2ఇ4, 3ఇ6), అభిషేక్ (24 పరుగులు; 18 బంతుల్లో 3ఇ4, 1ఇ6) ఆకట్టుకున్నారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా 7 వికెట్లకు 210 పరుగులే చేయగలిగింది. ట్రిస్టన్ స్టబ్స్ (45 నాటౌట్ పరుగులు; 21 బంతుల్లో 1ఇ4, 4ఇ6) టాప్ స్కోరర్. రికిల్‌టన్ (44 పరుగులు; 21 బంతుల్లో 4ఇ4, 3ఇ6) రాణించాడు.



# ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు

## టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

మరో రెండు రోజుల్లో టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. అయితే.. ఈ మెగా టోర్నీలో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని పాక్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. పాక్ ప్రభుత్వ నిర్ణయం కారణంగా భారత్, పాక్ మ్యాచ్ పై అనిశ్చితి ఏర్పడింది. తాజాగా భారత్‌తో మ్యాచ్ ఆడమని పాక్ ప్రభుత్వ ప్రకటనపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడమని తాము ఎన్నడూ చెప్పలేదన్నాడు. ఆ జట్టుతో మ్యాచ్ ఆడేందుకు తాము కొలంబో వెళతామన్నాడు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఫ్లెయిన్ టికెట్స్ కూడా బుక్ అయ్యాయని తెలిపాడు. సూర్యకుమార్ ఏం మాట్లాడంటే.. మా వైఖరి చాలా స్పష్టంగా ఉంది. మేము వారితో (పాక్) ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు. మా విమానాలు బుక్ అయ్యాయి. మేము కొలంబోకు వెళ్తున్నాము. మేం మొదట యూఎస్‌తో ఆ తరువాత నమీబియాతో ఆడతాం. ఆ తరువాత కొలంబో వెళతామని సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్ లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడమని మరోసారి పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ప్రధాన షెహబాబ్ షరీఫ్ తెలిపారు. దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందించారు. పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయంతో బీసీసీఐకి ఎలాంటి సంబంధం లేదన్నాడు. ఐసీసీనే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి తాము కట్టుబడి ఉంటామన్నాడు.

# తీవ్రంగా గాయపడ్డ బెన్ స్టోక్స్

ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాక్టీస్‌లో బాల్ తగలడంతో తన ముఖానికి గాయమైందని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఫొటోను షేర్ చేశాడు. అందులో బెన్ స్టోక్స్ కన్ను బాగా వాచిపోవడంతో పాటు పెదవి, ముక్కుకు గాయమైనట్లు కనిపిస్తోంది. ఈ ఫొటోకు స్టోక్స్ 'బంతి పరిస్థితి ఎలా ఉందో మీరు చూడాలి' అని నవ్వుతూ ఉన్న ఎమోజీతో క్యాప్షన్‌గా పేర్కొన్నాడు. ఇంగ్లండ్ మీడియా కథనాల ప్రకారం.. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు స్టోక్స్‌కు ఈ గాయం కాలేదని తెలుస్తోంది. తన సహచర ఆటగాళ్లతో పక్కన నిలబడి ఉన్న సమయంలో ఆకస్మాత్తు వచ్చిన బంతిని స్టోక్స్ గమనించలేదని, అది నేరుగా అతని ముఖం కుడి వైపున బలంగా తాకినట్లు సమాచారం. స్టోక్స్ ఇప్పటికే యాషెస్ సిరీస్‌లో అయిన గాయంతో ఇబ్బంది పడుతున్నాడు.పరిమిత ఓవర్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన స్టోక్స్.. కేవలం టెస్ట్ ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. జూన్‌లో న్యూజిలాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌తో మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు.

## పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే

# ఫీల్డింగ్ ఎంచుకున్నా

## ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన

వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026 టోర్నీలో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో వడోదర వేదికగా జరుగుతున్న ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన తెలిపింది.'మేం ఈరోజు ముందుగా ఫీల్డింగ్ చేయాలనుకుంటున్నాం. ఈ టోర్నీలో ఇది ఒక ట్రెండ్‌గా మారింది. పిచ్ బాగున్నప్పుడు.. మనం ఎంత స్కోరును ఛేజ్ చేయాలో తెలియడం ఎప్పుడూ మంచిదే. గత మ్యాచ్‌లో ఆడిన జట్టుతోనే మేం బరిలోకి దిగుతున్నాం. ఫైనల్ చేరడం అద్భుతమైన అనుభూతి. ఈ మ్యాచ్‌కు ముందు మాకు మంచి విరామం లభించింది.

# వడోదరలో చెలరేగిన ఢిల్లీ బ్యాటర్లు..



వడోదరలోని బీసీఏ స్టేడియం వేదికగా జరుగుతున్న మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగుతోంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణయం ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ ధాటికి తలకిందులైనట్లు కనిపిస్తోంది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 203 పరుగుల భారీ స్కోరు సాధించి, ఆర్సీబీ ముందు 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా లిజెల్ లీ (37) ఆరంభంలోనే సయాలి సత్ఘరే వేసిన ఓవర్‌లో వరుసగా రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మరో ఓపెనర్ షెఫాలీ వర్మ (20) తక్కువ స్కోరుకే అవుట్ అయినప్పటికీ, కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. జెమిమా కేవలం 32 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో 50 పరుగులు పూర్తి చేసి తన క్లాస్ చూపించింది. జెమిమా అవుట్ అయిన తర్వాత కూడా ఢిల్లీ పరుగుల వేగం తగ్గలేదు. లారా వోల్వార్డ్, షెనెల్లే హెన్రీ ఆర్సీబీ బౌలర్లను టార్గెట్ చేస్తూ భారీ షాట్లు ఆడారు. 18 ఓవర్లకే 164 పరుగులు చేసిన ఢిల్లీ, చివరి రెండు ఓవర్లలో మరింత దూకుడు ప్రదర్శించి స్కోరును 200 దాటించింది. లారా వూల్‌వార్డ్ట్ 44 పరుగులు చేయగా, షెనెల్లే హెన్రీ 15 బంతుల్లో అజేయంగా 35 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో లారెన్ బెల్ 4 ఓవర్లలో కేవలం 19 పరుగులే ఇచ్చి కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినప్పటికీ, మిగిలిన వారు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అరుంధతి రెడ్డి ఒక వికెట్ తీసినా 40 పరుగులు ఇచ్చింది. వడోదరలోని కోటంబి స్టేడియం పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. ఇక్కడ 160 పరుగుల స్కోరును ఛేజ్ చేయడమే గగనంగా ఉన్న తరుణంలో, ఆర్సీబీ ముందు ఏకంగా 204 పరుగుల లక్ష్యం ఉంది. అంటే ప్రతి ఓవర్‌కు 10 పరుగులకు పైగా రేటుతో బ్యాటింగ్ చేయాలి. రెండో ఇన్నింగ్స్‌లో డ్యూ ప్రభావం ఉంటే బ్యాటింగ్‌కు కొంచెం వెసులుబాటు దొరికే అవకాశం ఉందని కెప్టెన్ స్మృతి మంధాన ఆశిస్తోంది. ఇప్పుడు అంతా స్మృతి మంధాన, గ్రేస్ హారిస్ చేతుల్లోనే ఉంది. ఆర్సీబీ వరుసగా రెండో టైటిల్ గెలవాలంటే పవర్‌ప్లేలో భారీగా పరుగులు రాబట్టాలి. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మరిజన్నే కాప్, స్నేహ రాణా, మిన్ను మణిలు ఆర్సీబీని అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

## అభిషేక్ శర్మ మధ్యలోనే ఎందుకు వెనుదిరిగాడు?

**టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలవ్వకముందే టీమిండియా తన పదును చూపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ రాత్రి సౌతాఫ్రికాతో జరిగిన ఏకైక వార్మప్ మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 వేటను టీమిండియా ఘనంగా ప్రారంభించింది. సౌతాఫ్రికాతో జరిగిన ఏకైక వార్మప్ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా జట్టును 210 పరుగులకే కట్టడి చేసి విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ఫలితం కంటే కూడా భారత ఓపెనర్ల ప్రదర్శన, వారు తీసుకున్న నిర్ణయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. భారత ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఇషాన్ కిషన్ సిక్సర్ల వర్షం కురిపించాడు.**

## శ్రీ చిదంబరం గారు..ఓ మంచి కథ




వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వినయ్‌రత్నం దర్శకుడు. చింతా వినీషారెడ్డి, చింతా గోపాలరెడ్డి నిర్మాతలు. ఫిబ్రవరి 6న వంశీ నందిపాటి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఆ వేడుకకు నటి, నిర్మాత నిహారిక హాజరయ్యారు. మనసులోతుల్లో నుంచి పుట్టిన కథలే గొప్పవి అని ఆమె అన్నారు. ఇలాంటి కథలకు తప్పకుండా ఆదరణ లభిస్తుందని అన్నారు.

# అట్లీ, అల్లు అర్జున్ మూవీ రష్మిక హీరోయిన్ అంటూ ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం ఎఎ22 ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, దీనిపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటు తున్నాయి. సినిమా గురించి చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో నటించే హీరోయిన్‌ల గురించి మరో క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మరో ముగ్గురు కథానాయికలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించగా, ఇప్పుడు రష్మిక మందన నిజంగానే షూటింగ్‌లో జాయిన్ అయిందన్న వార్త మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రష్మిక పాల్గొంటోందని, అల్లు అర్జున్, జాన్వీ కపూర్, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భ్‌లతో కలిసి కీలక సన్నివేశాల్లో నటిస్తోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. దాదాపు నెల రోజుల పాటు కొనసాగే ఈ షెడ్యూల్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. రమ్య కృష్ణ, యోగిబాబు వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో విజయ్ దేవరకొండ,రష్మిక మందన పెళ్లి వార్తలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటంతో ఈ మూవీపై మరింత ఆసక్తి పెరిగింది. 'పుష్ప' సిరీస్‌లో అల్లు అర్జున్ , రష్మిక జంట బ్లాక్‌బస్టర్ హిట్ ఇవ్వడంతో ఈ కాంబో మళ్లీ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఈ చిత్రంలో రష్మిక నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆమె కెరీర్‌లో చేయని సరికొత్త పాత్రలో, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్స్ కాన్సెప్ట్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కుతుండగా, అల్లు అర్జున్ మల్టిపుల్ క్యారెక్టర్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం.



## 16 ఏళ్ల లోపు వారిని సోషల్ మీడియాకు దూరం చేయాలి



సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం యువతను, చిన్నారులను పెను ప్రమాదంలోకి నెడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఆన్‌లైన్ గేమింగ్ కారణంగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ విషాద ఘటనపై ప్రముఖ బాలీవుడ్ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ తీవ్రంగా స్పందించారు. 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించాలని గతంలోనే కోరిన ఆయన.. ఈ తాజా ఘటన నేపథ్యంలో మరోసారి కేంద్ర ప్రభుత్వానికి తన విజ్ఞప్తిని బలంగా వినిపించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.'ఘజియాబాద్‌లో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. వారు హింసకో, పేదరికానికో బలవ్వలేదు.. ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ వ్యసనం,సృష్టించిన కనిపించని ఒత్తిడికి బలైపోయారు. నేను మళ్ళీ చెబుతున్నాను.. చదువు కోసం తప్ప, మిగతా అన్ని విషయాల్లో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్‌లను నిషేధించాలి. బాల్యానికి కావాల్సింది సరైన మార్గదర్శకత్వం, ప్రేమ.. అంతే కానీ అల్గారిథమ్స్, స్క్రీన్లు కాదు. ఇది ఎవరినో నిందించడం కోసం కాదు, మన పిల్లలను కాపాడుకోవడం కోసం చేస్తున్న విజ్ఞప్తి. ఈ ఘటనను మరో వార్తగా చూసి మర్చిపోవద్దు.. ఇప్పుడైనా స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది'. అంటూ సోనుసూద్ రాసుకొచ్చాడు.




## బన్సాలీ మూవీ..దో దీవానే షెహర్ మే'

బాలీవుడ్ స్టార్ నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో సిద్ధాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'దో దీవానే షెహర్ మే'. ఈ చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రయూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అరేంజ్డ్ మ్యారేజ్ సెటప్‌లో కలిసిన ఇద్దరు వ్యక్తులు (శశాంక్ మరియు రోష్ని) మధ్య చిగురించిన ప్రేమ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. శశాంక్ (సిద్ధాంత్) తన ఉచ్చారణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రోష్ని (మృణాల్) తన అందం విషయంలో బాధపడుతూ ఉంటుంది. ఇద్దరు అసంపూర్ణమైన వ్యక్తులు ఒకరినొకరు ఎలా అర్థం చేసుకున్నారనేదే ఈ సినిమా. నేటి తరం యువత ప్రస్తుతం ఎదుర్కొంటున్న అభద్రతా భావం, ఒత్తిడి, నిజమైన ప్రేమ వెతుకులాటను ప్రతిబింబించేలా ఈ సినిమాను దర్శకుడు రవి ఉద్యావార్ తెరకెక్కించాడు. తెలుగులో 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాతోనే బాలీవుడ్‌కు పరిచయం అవుతుండటం విశేషం. భన్సాలీ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో ఇలా అరుణ్, జాయ్ సేన్ గుప్తా కీలక పాత్రలు పోషించారు.

## ఓటీటీలోకి రాజాసాబ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ హారర్ కామెడీ మూవీ 'ది రాజాసాబ' ఓటీటీలోకి రాబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం విడుదలైన నెల రోజుల్లోపై ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ అత్యంత భారీ ధరకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోగా.. ఫిబ్రవరి 6 నుంచి ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. అయితే ఓటీటీ వెర్షన్‌కి సంబంధించి గుడ్ న్యూస్ తెలిపింది చిత్రయూనిట్. ఈ సినిమా ఎక్సటెండెడ్ కట్‌తో ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రకటించింది. దీంతో థియేటర్‌లో మిస్ అయిన ప్రేక్షకులకి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రభాస్‌ను వింటేజ్ లుక్‌లో చూపిస్తూ మారుతి తెరకెక్కించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి ఆల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.






## మరో జన్మంటూ ఉటే.. దరశకుడిగా పుట్టను: గుణశేఖర్

బలమైన కథలు, భారీ సెట్‌స్‌లకు పెట్టింది పేరు దర్శకుడు గుణశేఖర్. 'బాల రామాయణం' 'చూడాలని ఉంది', 'ఒక్కడు'లాంటి సినిమాలతో సత్తా చాటిన ఆయన ఇప్పుడు ఈతరం కథతో 'యుఫోరియా' ను తెరకెక్కించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా 'మరో జన్మంటూ ఉంటే దర్శకుడిగా పుట్టను' అని ఇటీవల వ్యాఖ్యానించారు. 'డైరెక్టర్‌గా ప్రతిభ చాటిన అలా ఎందుకు అనాల్సి వచ్చింది? ట్రోలింగ్ కారణమా?' అని గురువారం ఓ విలేకరి ప్రశ్నించగా.. గుణశేఖర్ సమాధానమిచ్చారు.ట్రోలింగ్ సమస్య కాదు. అది ఎప్పుడూ ఉంటుంది. ఓ దర్శకుడి ఒత్తిడి గురించి చెబుతూ ఆ మాట అన్నాను. డైరెక్టర్ సీటులో కూర్చున్న ఎవరికైనా స్ట్రెస్ తప్పదు. ఏ ఉద్యోగంలోనైనా ఉంటుందిగానీ దర్శకులకు ఉండదు. తప్తి ఉంటేనే కంటినిండా నిద్రపడుతుంది. అలాంటి నిద్రను 1992లో వదిలేసిన నేను ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నా. మళ్లీ హాయిగా వచ్చే జన్మలోనే నిద్రపోవాలన్న ఉద్దేశంతో డైరెక్టర్‌గా పుట్టను అని అన్నాను' అని వివరణ ఇచ్చారు. భూమిక, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదల కానుంది. తాజా ప్రెస్‌మీట్‌లో భూమిక, గుణశేఖర్ కుమార్తె, నిర్మాత నీలిమ గుణ తదితరులు పాల్గొన్నారు. విలేకరులతో 'యుఫోరియా' టీమ్ పంచుకున్న విశేషాలివీ..

హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటనను యథాతథంగా తెరపైకి తీసుకొచ్చారన్న టాక్ వినిపిస్తోంది. ముందుగా కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తీయాలని నిర్ణయించుకున్నా. కానీ, కథ రాయడం మొదలుపెట్టాక అన్ని నగరాల్లోనూ, విదేశాల్లోనూ అలాంటి ఘటనలు జరిగాయి. ఈ సినిమాలోని సీన్స్ వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలను గుర్తుచేస్తాయన్నారు.

## సందీప్‌రెడ్డి వంగా సినిమా అంగీకరించేందుకు భయపడ్డా





రణ్‌బీర్ కపూర్ సందీప్‌రెడ్డి వంగా కాంబోలో తెరకెక్కిన 'యానిమల్' జపాన్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. జపనీస్‌లో ఫిబ్రవరి 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా రణ్‌బీర్, సందీప్ ఆన్‌లైన్‌లో మీడియాతో మాట్లాడారు. 'యానిమల్' విశేషాలతోపాటు దాని సీక్వెల్ 'యానిమల్ పార్క్' అప్‌డేట్ పంచుకున్నారు.

''యానిమల్' కథను సందీప్ చెప్పినప్పుడు.. అందులోని హీరో పాత్రను పోషించడంపై భయపడ్డా. ఈ సినిమా చేయాలా, వద్దా? అని కొన్ని రోజులు ఆలోచించా. కానీ, నేను చేయగలనని సందీప్ నమ్మారు. అదే నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. రణ్‌విజయ్ (హీరో రోల్).. తన కుటుంబాన్ని రక్షించేందుకు ఎంతకైనా పోరాడతాడు. ఎమోషనల్ పర్సన్. అదే అందరికీ కనెక్ట్ అయిందని అనుకుంటున్నా. సందీప్ నెరేట్ చేస్తున్నప్పుడే ఇందులోని ఎమోషన్‌కు కనెక్ట్ అయ్యా. యాక్షన్ ఉన్నా.. తండ్రికొడుకుల అనుబంధం కీలకం. ఈ సినిమా నా కెరీర్‌లో ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతిని పంచింది'' అని రణ్‌బీర్ పేర్కొన్నారు. ''ఈ సినిమా కథ చెప్పే సమయంలో రణ్‌బీర్ సందేహంలో ఉన్నట్లు అర్థమైంది. అందుకే.. ఫస్ట్ నెరేషన్ తర్వాత పూర్తి స్క్రిప్టు ఇవ్వడానికి కొంత సమయం పట్టింది. నా రెండో హిందీ సినిమానే రణ్‌బీర్‌తో చేయడం ఆనందంగా ఉంది. కథ రాస్తున్నప్పుడే.. ఇందులో హీరోగా రణ్‌బీర్ పర్‌ఫెక్ట్ అనుకున్నా'' అని సందీప్ రెడ్డి తెలిపారు. 'యానిమల్ పార్క్' షూటింగ్‌ను వచ్చే ఏడాదిలో ప్రారంభిస్తామని సందీప్‌రెడ్డి తెలిపారు. ప్రభాస్‌తో తెరకెక్కిస్తున్న 'స్పిరిట్' పూర్తవగానే ఆ చిత్రాన్ని మొదలు పెడతామన్నారు. సీక్వెల్‌లో తాను హీరోగానే కాకుండా విలన్‌గా కూడా నటించనున్నట్లు రణ్‌బీర్ చెప్పారు. 2023లో విడుదలైన 'యానిమల్' మూవీ రూ.900+ కోట్ల కలెక్షన్లు రాబట్టింది.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154